PRJI REGD NO. TGTEL/26/A4986

ప్రభాత కిరణమ్ — సత్యానికి వారధి

మేడ్చల్--మల్కాజిగిరి మంగళవారం 24-11-2026 సంపుటి : 01, సంచిక : 145 పేజీలు : 08 వెల రూ./-4 www.prabhathakiranam.com

Medchal malkajigiri volume:01, issue:145, pages:08 price : Rs./-4 Tuesday - 24-11-2026 Circulated to Telangana, published from medchal malkajigiri

మూడో స్థానంలో భారత్.. మోదీకి రెండో ర్యాంక్!

- ఆసియా పవర్ ఇండెక్స్ 2026 నివేదిక!
- ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన నేతగా ప్రధాని మోదీ
- తొలి స్థానంలో కొనసాగుతున్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్



ఆసియా ఖండంలో భారత్ తన ప్రాబల్యాన్ని మరింత విస్తరిస్తూ మూడో అత్యంత శక్తిమంతమైన దేశంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. మిగతా 2లో

ఆయిల్ ధరలు, ఇరాన్ దూకుడు.. అన్నింటికీ డెమోక్రాట్లే కారణం: ట్రంప్

- మధ్యంతర ఎన్నికల్లో ఓటమికి డెమోక్రాట్లనే నిందించిన ట్రంప్
- వారి వల్లే స్టాక్ మార్కెట్ పతనం, ఇరాన్ దూకుడు పెరిగిందన్న ట్రంప్



అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. డెమోక్రాట్లు రెండు సభల్లోనూ మెజారిటీ సాధించడం వల్లే దేశంలో స్టాక్ మార్కెట్లు పడిపోతున్నాయని, ఇరాన్‌తో యుద్ధ వాతావరణం మిగతా 2లో

కూటమి పక్షాల ఐక్యతకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉండాలి



- పోటీ చేసేవారిని అడ్డుకోవద్దు!
- గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో జరిగేవని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.
- పోటీ చేసే అభ్యర్థులను అడ్డుకోవద్దని పార్టీ నేతలను ఆదేశించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ.. నామినేషన్ వేసి పోటీ చేసే హక్కు ఉంటుందని ఓ ప్రకటనలో స్పష్టంచేశారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయ పార్టీలకు అతీతంగా, స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో జరిగేవని జనసేన అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పోటీ చేసే అభ్యర్థులను అడ్డుకోవద్దని పార్టీ నేతలను ఆదేశించారు. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ.. నామినేషన్ వేసి పోటీ చేసే హక్కు ఉంటుందని ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. పోటీ చేయాలనుకునే జనసేన నాయకులు, మిగతా 2లో

- కేటీఆర్ ఊహా ప్రపంచంలో బతుకుతున్నారు: భట్టి ఘాటు వ్యాఖ్యలు
- కేటీఆర్ వాస్తవాలు వదిలేసి సోషల్ మీడియా లోకంలోనే ఉంటున్నారని వ్యాఖ్య
- తమ గత వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందన్న విమర్శ
- పదేళ్ల పాలనలో అప్పుల ఊబిలోకి నెట్టారు
- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు
- పార్టీ పటిష్టత, ప్రచార కార్యక్రమాలపై నూతన ఇన్‌చార్జితో చర్చించాం
- ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆదాయాన్ని తిరిగి ప్రజలకే చేరవేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- గతంలో సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైతే ప్రస్తుతం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు.
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆదాయాన్ని, వనరులను దుర్వినియోగం చేయడంతోపాటు రాష్ట్రాన్ని రూ.8.20 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు.

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలే

ప్రజల సంపదను ప్రజలకే పంచుతున్నాం



ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ఆదాయాన్ని తిరిగి ప్రజలకే చేరవేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గతంలో సంపద, వనరులు కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైతే ప్రస్తుతం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆదాయాన్ని, వనరులను దుర్వినియోగం చేయడంతోపాటు రాష్ట్రాన్ని రూ.8.20 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ, పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి సందీప్ కుమార్‌ను సోమవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించిశాలువాతో సత్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్టీ సంస్థాగత వ్యవహారాలు, భవిష్యత్ ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల మిగతా 2లో

సర్'ను వ్యతిరేకించే వాళ్లంతా దేశద్రోహులే



- కాంగ్రెస్‌కు సింగిల్ డిజిట్ వస్తుంది
- 14 కోట్ల ఓట్లు తొలగించి ఉంటే ఆధారాలు చూపాలి
- నితిన్ నబిన్ యాత్రను లక్ష మందితో సక్సెస్ చేసి చరిత్ర సృష్టిస్తాం
- కరీంనగర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ లక్ష మందితో నిర్వహించనున్న మహా పాదయాత్ర ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణతోపాటు సర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెబుతామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

కరీంనగర్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ లక్ష మందితో నిర్వహించనున్న మహా పాదయాత్ర ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణతోపాటు సర్ (ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ)పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెబుతామని కేంద్ర హోంశాఖ మిగతా 2లో

రహదారి డిజైన్ మార్చే అవకాశం ఉన్నా

కక్షసాధింపుతో కూల్చేశారు

పురాతన ఆలయాన్ని కూల్చివేయడం దారుణం: భూమన కరుణాకర్ రెడ్డి

- ఆలయాలు కూల్చివేస్తూ సనాతన ధర్మ పరిరక్షణా? : భూమన
- తిరుపతి జిల్లా ఆంజనేయపురంలో అభయ ఆంజనేయస్వామి ఆలయం తొలగింపు
- కడప-రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చర్యలు చేపట్టిన అధికారులు



తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఆంజనేయపురంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయం తొలగింపు స్థానికంగా తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. కడప-రేణిగుంట జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా మిగతా 2లో

కాంగ్రెస్ సర్కార్‌కు కౌంట్‌డౌన్.. 500 రోజుల తర్వాత సీఎంగా కేసీఆర్



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి బిడ్డలు పెడుతున్న స్కూళ్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి బిడ్డలు పెడుతున్న స్కూళ్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో

శ్రీ సత్యసాయి బాబా జయంతి

ఇకపై రాష్ట్ర పండుగ

విశాఖలో ఆసియాన్-ఇండియా సదస్సు

- బ్లూ ఎకానమీపై నారా లోకేశ్ కీలక ప్రసంగం
- విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో బాబా చేసిన సేవలు చిరస్మరణీయమన్న లోకేశ్
- సత్యసాయి చూపిన సేవా మార్గాన్ని భావితరాలకు అందిస్తామని వ్యాఖ్య
- విశాఖలో ఘనంగా ఆసియాన్-ఇండియా మారిటైమ్ సదస్సు
- ఏపీని గ్లోబల్ మారిటైమ్ గేట్‌వేగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సముద్ర వాణిజ్యం, పారిశ్రామిక రంగానికి ప్రధాన గేట్‌వేగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో ఇండియా ఫౌండేషన్, మిగతా 2లో

ఘర్షణలకు తావులేకుండా సామరస్యపూర్వక పరిష్కారం ఉండాలి



- రాజమండ్రిలో రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసిన కవిత.. చంద్రబాబుకు కీలక విజ్ఞప్తి..!
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనం, నిస్సహాయత వల్లే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనం, నిస్సహాయత వల్లే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోతోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. మిగతా 2లో

- ఏపీ క్యాబినెట్ భేటీపై కీలక నిర్ణయం.. ఈసారి హైబ్రిడ్ విధానంలో సమావేశం
- పౌరసేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టండి: సీఎం చంద్రబాబు
- సత్యసాయిబాబా సేవలు చిరస్మరణీయం
- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా నివాళులర్పించిన చంద్రబాబు
- విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో సత్యసాయి అందించిన సేవలు చిరస్మరణీయమని వెల్లడి
- అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే సందేశం ఎప్పటికీ ఆదర్శనీయమని వ్యాఖ్య
- భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.
- సత్యసాయి బాబా సమాజానికి అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు
- సత్యసాయి బాబా జీవితం, ఆయన అందించిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం చంద్రబాబు,"భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారు అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సమాజ సేవను స్మరించుకుందాం.

మానవాళికి ప్రేమ, సేవలను నేర్పిన మహనీయుడు సత్యసాయి

ఏపీ కేబినెట్ సమావేశం వాయిదా



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సత్యసాయి బాబా సమాజానికి అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. మిగతా 2లో

సత్యసాయి భక్తులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు



- ది ఫైనాన్షియల్ స్టాండర్డ్ ప్రారంభంపై వైఎస్ జగన్ అభినందనలు
- సోమవారం సత్యసాయి బాబా జయంతి సందర్భంగా భక్తులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలిపారు.
- ప్రేమ, కరుణ, సేవాభావాలే మానవ జీవితానికి నిజమైన విలువలని బోధించిన మహనీయుడు భగవాన్ సత్యసాయి బాబా అని కొనియాడారు.

సోమవారం సత్యసాయి బాబా జయంతి సందర్భంగా భక్తులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, కరుణ, సేవాభావాలే మానవ జీవితానికి నిజమైన విలువలని మిగతా 2లో

మూడో స్థానంలో భారత్.. మోదీకి రెండో ర్యాంక్!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావవంతమైన నాయకత్వం, బలమైన ఆర్థిక అంచనాలు, వ్యూహాత్మక దౌత్య సంబంధాల అండతో భారత్ ఈ ఘనత సాధించిందని ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' తాజా 'ఆసియా పవర్ ఇండెక్స్' నివేదికలో వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తర్వాత ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన ప్రాంతీయ నాయకుడిగా మోదీ నిలిచారని ఈ నివేదిక స్పష్టం చేసింది.లోవీ ఇన్‌స్టిట్యూట్ ప్రాజెక్ట్ లీడ్ డాక్టర్ హంటర్ మార్స్టన్ వివరాల ప్రకారం.. భారత్ తన స్కోరును 40.5 పాయింట్లకు పెంచుకొని ప్రధాన శక్తిగా స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2018లో ఈ ఇండెక్స్ ప్రారంభమైన నాటి నుంచి పరిశీలిస్తే, చైనాతో ఉన్న అంతరాన్ని భారత్ అత్యంత కనిష్ఠ స్థాయికి తగ్గించగలిగింది. అయినప్పటికీ చైనా శక్తి ఇప్పటికీ భారత్ కంటే 80 శాతం అధికంగానే ఉంది. మొత్తం ఎనిమిది కీలక విభాగాల్లో పరిశీలించగా.. ఐదింటిలో భారత్ మంచి వృద్ధిని నమోదు చేసింది. ఆగ్నేయాసియా దేశాలతో రక్షణ సంబంధాలు బలపడటం, బ్రహ్మోస్ క్షిపణుల విక్రయాలతో భారత్ రక్షణ నెట్‌వర్క్ విభాగంలో 9వ స్థానానికి చేరుకుంది. భారత సాంస్కృతిక ప్రభావం సైతం 43.8 పాయింట్లకు పెరిగింది.అయితే రూపాయి విలువ క్షీణించడం, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆర్థిక గణాంకాల విధానంలో మార్పులు, విదేశీ పెట్టుబడుల్లో దాదాపు 20 బిలియన్ డాలర్ల తగ్గుదల వంటి సవాళ్లు భారత్‌కు ప్రతికూలంగా మారాయి. గల్ఫ్ సంక్షోభ సమయంలో భారత్ దౌత్యపరంగా కాస్త తక్కువ ప్రొఫైల్ పాటించడంతో మోదీ వ్యూహాత్మక ఆకాంక్షలపై అంచనాలు కాస్త తగ్గినట్లు నివేదిక పేర్కొంది. అయినప్పటికీ ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌కు అవకాశాల విస్తృతి చాలా ఎక్కువగా ఉందని తేల్చింది. మరోవైపు పశ్చిమాసియాపై అమెరికా దృష్టి పెట్టడంతో ఆసియాలో చైనా మరింత పట్టు సాధించిందని, సైనికపరంగా అమెరికా–చైనాల మధ్య తేడా మరింత తగ్గిపోయిందని నివేదిక పేర్కొంది.

ఆయిల్ ధరలు, ఇరాన్ దూకుడు.. అన్నింటికీ డెమోక్రాట్లే కారణం: ట్రంప్

ముదురుతోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ ఓటమికి డెమోక్రాట్లతో పాటు ఇరాన్‌ను కూడా బాధ్యులను చేస్తూ తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో వరుస పోస్టులు చేశారు.డెమోక్రాట్లు గెలిస్తే స్టాక్ మార్కెట్ కుప్పకూలుతుందని, ఇరాన్ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని తాను ముందే ఊహించానని ట్రంప్ పేర్కొన్నారు. "ఇప్పటివరకు 81,000 మంది నిరసనకారులను ఇరాన్ హతమార్చింది. ఇప్పుడు డెమోక్రాట్ల విజయం వారికి మరింత ధైర్యాన్నిచ్చింది. గత వారంలో ఇరాన్ గత సంవత్సరంలో ఎన్నడూ లేనంతగా డ్రోన్లు, క్షిపణులను ప్రయోగించింది. అయితే అమెరికా రక్షణ వ్యవస్థ వాటన్నింటినీ కూల్చివేసింది. భయపడాల్సిన పనిలేదు, ఎలాంటి నష్టం జరగలేదు" అని ఆయన తెలిపారు.ఎన్నికలకు ముందు డెమోక్రాట్లు, ఇరాన్ కలిసికట్టుగా ఆయిల్ ధరలను వీలైనంత ఎక్కువగా ఉంచడానికి ప్రయత్నించాయని ట్రంప్ విమర్శించారు. "డెమోక్రాట్లు బలహీనులు, దేశాన్ని నాశనం చేసేవారని ఇరాన్ నేతలు భావిస్తారు. కానీ నేను అలా జరగనివ్వను. ఈ విషయాన్ని ఓటర్లు ఎన్నికలకు ముందే అర్థం చేసుకోకపోవడం దురదృష్టకరం. ఎన్నికల తర్వాత ఆయిల్ ధరలు రికార్డు స్థాయిలో తగ్గడం ఆసక్తికరంగా లేదా?" అని ప్రశ్నిస్తూ, ఇదంతా ఒక పెద్ద మోసం అని అభివర్ణించారు.ఇటీవలే సెనేట్ 48-51 ఓట్ల తేడాతో 'వార్ పవర్స్' తీర్మానాన్ని తిరస్కరించింది. దీంతో ఇరాన్‌పై సైనిక చర్య తీసుకునే విషయంలో ట్రంప్ అధికారానికి ఎలాంటి ధోకా లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాగా, మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా ప్రతినిధుల సభలో సుమారు 258 సీట్లతో భారీ మెజారిటీ సాధించారు. సెనేట్‌లో కూడా 54-44 ఆధిక్యంతో నియంత్రణ సాధించారు. పెరుగుతున్న ధరలు, ట్రంప్ పరిపాలనపై వ్యతిరేకతతో ఈ ఫలితాలు వెలువడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

కూటమి పక్షాల ఐక్యతకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉండాలి

జనసైనికులు, వీర మహిళలు ఎవరైనా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసి పోటీ చేయవచ్చన్నారు. వారిని పార్టీ నాయకులెవరూ అడ్డుకోరాదని స్పష్టంచేశారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల తరహాలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సీట్ల పంపకాలు ఉండవని తేల్చిచెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించి.. సమస్యలను పరిష్కరించేలా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్ డెస్క్ సభ్యులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ.. అభ్యర్థులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి పని చేస్తారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని వెంటనే పార్టీ కేంద్ర ఎన్నికల కో-ఆర్డినేషన్ కమిటీ దృష్టికి తీసుకురావాలని పవన్ ఆదేశించారు. మున్సిపాలిటీ, పరిషత్ ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయం స్ఫూర్తిని పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగించాలని పిలుపిచ్చారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై పార్టీ ముఖ్య నేతలతో మధ్యాహ్నం ఆయన సమీక్షించారు. 26వ తేదీన జరిగే మొదటి విడత పంచాయతీ ఎన్నికలకు జనసేన శ్రేణులు, నాయకులు, సర్వసన్నద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. మూడు విడతల్లోనూ ఎన్నికలు సామరస్యంగా జరిగేలా చూడాలని ఆయన చెప్పారు. కూటమి పక్షాల ఐక్యతకు ఈ ఎన్నికలు నిదర్శనంగా ఉండాలన్నారు.పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత సామరస్యపూర్వక వాతావరణంలో జరగాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కీలక పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రజాస్వామ్యానికి పంచాయతీ ఎన్నికలు ఎంతో కీలకమని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం ఉండాలని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ అనేది కేవలం పోలీసులది మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి సమిష్టి బాధ్యత అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలు, వ్యక్తిగత కక్షలను పక్కనపెట్టి గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఘర్షణలు, ఉద్రిక్తతలకు దూరంగా ఉంటూ ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవడం ద్వారా గ్రామాల గౌరవాన్ని నిలబెట్టాలని పవన్ కల్యాణ్ కోరారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించుకుంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

సర్'ను వ్యతిరేకించే వాళ్లంతా దేశద్రోహులే

సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి భారత పౌరుడికి స్థానం ఉండాలని, మరణించినవారి పేర్లు, డూప్లికేట్ ఓట్లను తొలగించడం అవసరమని పేర్కొన్నారు. ఆదివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.'ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండటం ప్రజాస్వామ్యానికి అత్యంత ముఖ్యం. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన నకిలీ ఓట్లను తొలగించడం ఎస్ఐఆర్ లక్ష్యం. ఇలాంటి ప్రక్రియను వ్యతిరేకించే వాళ్లంతా దేశ ద్రోహులే. అలాంటి వారు దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలి. విదేశీయులకు ఓటు హక్కు కావాలని కోరడం మూర్ఖత్వం.14 కోట్ల మంది కాదు కదా.. అర్హులైన 14 లక్షల మంది ఓట్లు తొలగించినట్లయినా సరే ఆధారాలు చూపాలని రాహుల్ గాంధీకి సవాల్ విసురుతున్నా. ఆధారాలుంటే కోర్టుకు వెళ్లి న్యాయం పొందవచ్చు. బాధితులను మీడియా ముందు ప్రవేశపెట్టాలి. మరణించినవారి పేర్లు తొలగించకూడదా? డూప్లికేట్ ఓట్లను అలాగే ఉంచాలా?' అని పేర్కొన్నారు. సీఈసీపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం చర్చకు వస్తే వాస్తవాలను ఆధారాలతో వివరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ సింగిల్ డిజిట్ స్థానాలకే పరిమితమవుతుందని, మంత్రుల్లో చాలామంది ఓడిపోతారని బండి సంజయ్ జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉందన్నారు. అవినీతి, అక్రమాలు, కుటుంబ పాలన విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ ఉందని చెప్పారు. బీజేపీ ప్రజా సమస్యలపై పోరాడుతూ ఉత్తర, దక్షిణ తెలంగాణలో పార్టీని విస్తరిస్తుందన్నారు.

ఘర్షణలకు తావులేకుండా సామరస్యపూర్వక పరిష్కారం ఉండాలి

కృష్ణా జలాల విషయంలో ఏపీ నాయకులను విమర్శించడం కంటే తెలంగాణ సీఎం వైఖరిని ప్రజలు తప్పుపడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఇరు రాష్ట్రాల మధ్య నీటి వనరుల పంపిణీ జరగాలని, ఇందుకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహకరించాలని కోరారు.తన స్నేహితురాలి తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు కవిత రాజమండ్రికి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాలుగా విడిపోయినా ప్రజలుగా కలిసుండాలని ఆకాంక్షించారు. కృష్ణా జలాల విషయంలో ఎలాంటి అనుమతులు లేకపోయినా ఏపీ నీటిని తరలించుకుపోతోందని ఆరోపించారు. ఈ పరిస్థితికి ఆంధ్రా నాయకులను విమర్శించడం కంటే తెలంగాణ ముఖ్యమంత్రి అచేతన, నిస్సహాయ వైఖరే కారణమని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు.రాష్ట్ర విభజన జరిగినప్పుడే నిబంధనల ప్రకారం, అపెక్స్ కౌన్సిల్ సూచించిన విధానంలో నీటి పంపకాలు జరగాలని భావించామని కవిత గుర్తుచేశారు. ఇరు రాష్ట్రాలు స్నేహపూర్వక వాతావరణంలో నీటి పంపకాలు చేసుకుంటే పరస్పర సంబంధాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. ఈ దిశగా చంద్రబాబు నాయుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్రంలో బీజేపీతో పొత్తులో ఉన్నామనే కారణంతో తెలంగాణ నీటి వనరులను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తే మాత్రం రెండు రాష్ట్రాల మధ్య మరోసారి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. కాబట్టి కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఘర్షణలకు తావులేకుండా సామరస్యపూర్వక పరిష్కారం ఉండాలని, అందుకు చంద్రబాబు చొరవ తీసుకోవాలని కవిత కోరారు.

సత్యసాయి భక్తులకు వైఎస్ జగన్ శుభాకాంక్షలు

బోధించిన మహనీయుడు భగవాన్ సత్యసాయి బాబా అని కొనియాడారు. -అందరినీ ప్రేమించండి.. అందరికీ సేవ చేయండి' అన్న ఆయన సందేశం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా భక్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ప్రముఖ మీడియా సంస్థ 'ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్' కొత్తగా ప్రారంభించిన జాతీయ ఆంగ్ల బిజినెస్ దినపత్రిక 'ది ఫైనాన్షియల్ స్టాండర్డ్' ప్రారంభోత్సవం సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు."ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంస్థ నుంచి కొత్తగా ప్రారంభం కావటంపై హర్షం. భారతదేశ ఆర్థిక ప్రగతి, అభివృద్ధి ప్రయాణంలో ఈ కొత్త పత్రిక కీలక పాత్ర పోషించాలి. భారత్ వృద్ధి ప్రస్థానం అత్యున్నత శిఖరాలకు చేరుకునే తరుణంలో.. ఈ పత్రిక అత్యున్నత సంపాదకీయ ప్రమాణాలను పాటించాలని కోరుకుంటున్నా. ది ఫైనాన్షియల్ స్టాండర్డ్ ప్రయాణం విజయవంతం కావాలి. టీమ్ మొత్తానికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు'అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఇక కలే

అమలుపై సందీప్ కుమార్‌తో చర్చించినట్లు తెలిపారు. సంస్థాగత వ్యవహారాల్లో, యువజన కాంగ్రెస్‌లో సుదీర్ఘ అనుభవం ఉన్న సందీప్ కుమార్ సేవలు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ బలోపేతానికి ఎంతగానో ఉపయోగ పడతాయని భట్టి విశ్వాసం వ్యక్తం చేశారు.

పార్టీలో విభేదాల్లేవు.. క్రమశిక్షణ సహజం

పార్టీలో అంతర్గత విభేదాలున్నాయన్న ప్రచారాన్ని భట్టి ఖండించారు, ఊహాజనిత ప్రచారాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ పటిష్టంగా ఉందని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యాచరణతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఏ సంస్థకైనా క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని, అది తమ పార్టీకి సహజమైన అంతర్భాగమని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల వినియోగంపై బీఆర్ఎస్ నాయకత్వం కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణకు నదీ జలాల ద్వారా అత్యధిక ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఇతర మంత్రివర్గ సహచరులతో కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు బీఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజలు వాస్తవాలను గమనించాలని కోరారు.గత పదేళ్లలో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, స్వేచ్ఛ లేని జీవితాన్ని అనుభవించారని భట్టి అన్నారు. వనరులు దోపిడీకి గురికావడం, వ్యవస్థలు దెబ్బతినడం, ఆస్తులు ధ్వంసం కావడం వంటి పరిణామాలను ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ప్రధాన ఉద్దేశం ఇక్కడి వనరులు, ఆస్తులు, సంస్థలు ప్రజల అభివృద్ధికి ఉపయోగపడాలన్నదేనని వివరించారు. అయితే పదేళ్ల పాలనలో భారీగా అప్పులు తెచ్చి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని విమర్శించారు.

ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని వివరించారు. రైతులకు రైతు భరోసా, కోటి ఆరు లక్షల కుటుంబాలకు వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం, 53 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 46 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని, రోజువారీ అల్పాహారంతోపాటు వారంలో ఆరు రోజుల్లో రోజు విడిచి రోజు పాలు, రాగి జావ అందిస్తున్నామని చెప్పారు. 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. పేదలకు సొంతింటి కల సాకారం చేసేందుకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఏడాదికి రూ.10 లక్షల వరకు వైద్య సేవలు పొందేలా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

విద్య, మహిళా సాధికారతకు పెద్ద పీట

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని భట్టి తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో భవనాలు, విద్యా సదుపాయాలు, క్రీడలు, ఇతర పాఠ్యేతర కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా ఏటా రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రైతులకు రైతు భరోసాతోపాటు ధాన్యానికి కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు.రాష్ట్రానికి వచ్చే ఆదాయం, ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా సమకూరే నిధులను తిరిగి ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ఇంతకంటే ఎక్కువ ఆదాయం, అప్పులు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో సంక్షేమ పథకాలు ఎందుకు అందించ లేదని ప్రశ్నించారు. రాష్ట్ర సంపదను ప్రజలకు పంచుతూ, పేద కుటుంబాల జీవన ప్రమాణాలను పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.

మానవాళికి ప్రేమ, సేవలను నేర్పిన మహనీయుడు సత్యసాయి

సత్యసాయి బాబా జీవితం, ఆయన అందించిన సందేశాన్ని గుర్తుచేసుకుంటూ సీఎం చంద్రబాబు, "భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారు అందించిన ఆధ్యాత్మిక, ధార్మిక, సమాజ సేవను స్మరించుకుందాం. అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు అనే దివ్య సందేశంతో మానవాళికి ప్రేమ, సేవ, మానవతా విలువలను నేర్పిన మహనీయులు శ్రీ సత్యసాయి బాబా. నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని చాటారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసలపై సత్యసాయి బోధనలు ఎప్పటికీ ఆచరణీయం. విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో వారు అందించిన సేవలు చిరస్మరణీయం. సత్యసాయి చూపిన సేవామార్గాన్ని అనుసరిద్దాం" అని పేర్కొన్నారు.శ్రీసత్యసాయిబాబా జయంతిని పురస్కరించుకుని ఆయన అందించిన విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 'అందరినీ ప్రేమించు.. అందరినీ సేవించు' అనే దివ్య సందేశంతో సత్యసాయిబాబా మానవాళికి ప్రేమ, సేవ, మానవతా విలువలను నేర్పిన మహనీయులని సీఎం కొనియాడారు. నిస్వార్థ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని చాటిచెప్పిన ఆయన, విద్య, వైద్యం, తాగునీటి రంగాల్లో అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొంటూ, బాబా చూపిన సేవామార్గాన్ని అందరూ అనుసరించాలని కోరారు. మరోవైపు.. శ్రీసత్యసాయిబాబా జయంతి సందర్భంగా సాయి భక్తులందరికీ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జాతి సంస్కృతిని దేశ విదేశాలకు చాటిచెప్పిన మహానుభావుడు సత్యసాయిబాబా అని ఆయన ప్రశంసించారు. నిరంతర సేవా కార్యక్రమాల ద్వారా గొప్ప మానవతావాదిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడుతూ, మానవ సేవే పరమావధిగా జీవించిన సాయి బోధనలను ఈ సందర్భంగా స్మరించుకుందామని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలపై సీఎం చంద్రబాబు ఈరోజు (సోమవారం) రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సాంఘిక, బీసీ, మైనారిటీ సంక్షేమశాఖలు, ఆర్థిక శాఖ, మున్సిపల్, ఇంధన శాఖ, ఆర్టీజీఎస్ అధికారులు హాజరయ్యారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందిస్తున్న పౌర సేవలను మరింత మెరుగ్గా మార్చే అంశంపై సీఎం మార్గనిర్దేశం చేశారు. కెపాసిటీ బిల్డింగ్ ద్వారా ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంచాలని ప్రభుత్వ శాఖలకు సూచించారు. ప్రభుత్వం అందించే సేవలపై సానుకూల ప్రజాభిప్రాయంతోనే మరింత మెరుగైన పాలన అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. పర్యవేక్షణా లోపాలను సరి చేసుకుంటూ ముందుకు వెళ్లాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీ క్యాబినెట్ భేటీ ఈ నెల 27న నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశాన్ని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించాలని నిర్ణయించింది. అందుబాటులో ఉన్న మంత్రులు సచివాలయంలో జరిగే సమావేశానికి హాజరుకావాలని.. అలా వీలు కానీ మంత్రులు వర్చువల్‌గా హాజరు కావాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సోమవారం క్యాబినెట్ నోట్ జారీ చేశారు.అసలు అయితే.. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ క్యాబినేట్ సమావేశం.. నవంబర్ 26న జరగాల్సి ఉంది. కానీ నవంబర్ 26వ తేదీ రాష్ట్రంలోని 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ కారణంగా ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 27కు ఈ క్యాబినెట్ భేటీని వాయిదా వేసింది.ఏపీ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన ఈ భేటీని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సీఎం, మంత్రుల ఇతర అధికారిక కార్యక్రమాలు, పరిపాలనాపరమైన కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు, పలు కీలక విధానపరమైన అంశాలపై చర్చించి ఆమోదం తెలపాల్సి ఉంది. అయితే సమావేశం వాయిదా పడటంతో ఆయా కీలక నిర్ణయాలపై తదుపరి భేటీలో స్పష్టత రానుంది. ఇందుకు సంబంధించి అన్ని శాఖల అధికారులకు ఇప్పటికే సమాచారం అందించారు. కేబినెట్ సమావేశం తిరిగి ఎప్పుడు నిర్వహించాలనే దానిపై త్వరలోనే కొత్త తేదీని ప్రకటించనున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడిన వెంటనే మంత్రివర్గ భేటీకి సంబంధించిన తాజా షెడ్యూల్‌ను విడుదల చేస్తామని అధికారులు తెలిపారుఅని పిలవాల్సి వస్తోందని ఆయన విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.వైఎస్ షర్మిల కుమార్తె వివాహానికి తనను ఆహ్వానించడంపై సాక్షి పత్రికలో వచ్చిన కథనాల పట్ల చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇంటికి వచ్చి పెళ్లికి పిలిస్తే సొంత చెల్లిపైనే అసభ్యంగా రాస్తారా? షర్మిల తన కుమార్తె పెళ్లికి నన్ను పిలిచారు. దీనిపై ఇంత నీచపు రాతలు అవసరమా? రాజకీయాలు, వ్యక్తిగత సంబంధాలు వేరనే కనీస అవగాహన కూడా లేదా?" అని ఆయన ప్రశ్నించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డితో తనకున్న స్నేహాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. "రాజశేఖరరెడ్డి, నేను మంచి స్నేహితులం. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ మా వ్యక్తిగత సంబంధాలు ఎన్నడూ చెడిపోలేదు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు షర్మిల, జగన్ ఇద్దరి పెళ్లిళ్లకూ నన్ను పిలిచారు, నేను హాజరయ్యాను.

రహదారి డిజైన్ మార్చే అవకాశం ఉన్నా కక్షసాధింపుతో కూల్చేశారు

అధికారులు ఈ ఆలయ నిర్మాణాన్ని తొలగించారు. ఈ పరిణామంపై వైసీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఆలయ కూల్చివేత సమాచారం అందుకున్న టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పల్లవ రాజుల కాలం నాటి ఈ పురాతన ఆలయంలో అన్నమయ్య, కంచి చంద్రశేఖర స్వామీజీ పూజలు చేసినట్లు చరిత్ర ఉందని భూమన పేర్కొన్నారు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన ఆలయాన్ని కూల్చివేయడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ రహదారి డిజైన్‌లో మార్పులు చేసే అవకాశం ఉన్నప్పటికీ, కక్ష సాధింపు ధోరణితోనే ప్రభుత్వం ఆలయాన్ని తొలగించిందని భూమన ఆరోపించారు. సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... పురాతన హిందూ ఆలయాల తొలగింపును ఎలా సమర్థ

ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



రుద్రంగి: నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): రుద్రంగి మండల కేంద్రంలోని ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవానికి ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. వైష్ణవి అర్చకుల ఆధ్వర్యంలో సంప్రదాయంగా శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే శ్రీ లక్ష్మీనరసింహస్వామి కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. రుద్రంగి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం, జాతర, రథోత్సవం కార్యక్రమానికి పరిసర మండలాల నుండి భక్తులు తరలి రానున్నారు. మంగళవారం స్వామి దర్శనం,తిరునాళ్లు (జాతర), యక్షగానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. బుధవారం స్వామి రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, డైరెక్టర్ లు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్ష నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చందుర్తి శ్రీ మహాలక్ష్మి ఆలయంలో వైభవంగా మహాలింగార్చన



చందుర్తి: నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయంలో సోమవారం సాయంత్రం మహాలింగార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మహా పాదయాత్రకు తరలి వెళ్లిన బిజెపి పార్టీ శ్రేణులు



చందుర్తి: నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో సోమవారం నిర్వహించే మహా పాదయాత్రకు బిజెపి పార్టీ చందుర్తి నుండి భారీ తరలి వెళ్లారు. కరీంనగర్ కి మహా పాదయాత్ర సందర్భంగా విచ్చేస్తున్న నితిన్ నబిన్ మహా పాదయాత్ర కార్యక్రమానికి చందుర్తి మండల కేంద్రం నుండి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సోమారంపేటలో విద్యుత్ వైర్ల చోరీ.. రైతులకు నష్టం



ఇల్లంతకుంట, **నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్):** ఇల్లంతకుంట మండలం సోమారంపేట గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాల వద్ద ఆదివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు విద్యుత్ వైర్లను చోరీ చేశారు. పలువురు రైతుల వ్యవసాయ బోరు మోటార్ల నుంచి స్టార్టర్ బాక్సుల వరకు అమర్చిన సుమారు 210 మీటర్ల విద్యుత్ వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు వైర్లు చోరీకి గురైనట్లు గుర్తించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో రైతులు పోరెడ్డి ఆనందరెడ్డి, పోరెడ్డి రఘుపతిరెడ్డి, తడకపల్లి లచ్చయ్య, దొరగొల్ల కొమురయ్య, నాలువాల రాజు, దొరగొల్ల మల్లయ్య, పోరెడ్డి సత్తవ్వ, ఐరెడ్డి రాజు, వెంకట్‌రావు, పల్లె గ్రామానికి చెందిన నారెడ్డి భాగ్యరెడ్డి తదితరులకు నష్టం వాటిల్లింది. విద్యుత్ వైర్లు చోరీ కావడంతో బోరు మోటార్ల ద్వారా సాగు పనులకు ఆటంకం ఏర్పడిందని, తిరిగి కొత్త వైర్లు ఏర్పాటు చేసుకోవడానికి అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ఘటనపై విచారణ చేపట్టి, చోరీకి పాల్పడిన వారిని గుర్తించి తమకు న్యాయం చేయాలని కోరారు.

చిన్నారుల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరం

కోసిని గ్రామంలో తొలిముద్ద కార్యక్రమం ప్రారంభం



కాగజ్‌నగర్ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారంపై అవగాహన కల్పించే లక్ష్యంతో కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన తొలిముద్ద కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వసాకే పుల్లబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, తల్లులు పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గంగాభవాని పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోకు రెబ్బెన గ్రామపంచాయతీ పాలకవర్గం ఘన సన్మానం



రెబ్బెన, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): రెబ్బెన మండల నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఎండీ అంజద్ పాషాకు రెబ్బెన గ్రామపంచాయతీ పాలకవర్గం ఘన స్వాగతం పలికి సన్మానించింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చిన ఆయనకు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఎంపీడీవో పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వేములవాడ రాజన్నను దర్శించుకున్న టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్



వేములవాడ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ తన కుమారుడి వివాహం అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ దర్శనానికి సంబంధించిన ఏర్పాట్లను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రాజరాజేశ్వర స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై మూడు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

రెబ్బెన, గంగాపూర్, తుంగెడలో అధికారుల, ప్రజాప్రతినిధుల ప్రచారం



రెబ్బెన, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెబ్బెన మండలంలోని రెబ్బెన, గంగాపూర్, తుంగెడ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ పథకం ప్రయోజనాలను వివరించారు. రెబ్బెన గ్రామ పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎండీ అంజద్ పాషా, తహసీల్దార్, గ్రామ సర్పంచ్, ఆర్టీఏ మెంబర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే పథకం లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వివరించారు. గంగాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆదివారం సర్పంచ్ వెంకటేశం చారి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న లెక్కల రాజేశ్వరి, వాడై సావిత్రిలకు బీమా కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లెండుగురే ఇస్తారి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, వార్డు సభ్యులు దుర్గం వెంకట్, రాజేష్, జాగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గందే సంతోష్, యువత, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తుంగెడ గ్రామంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందించే పథకం లక్ష్యాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు డోంగ్రి తిరుపతి, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలగాని పర్వతాలు, ఉపసర్పంచ్ డోంగ్రి రాజశేఖర్, యువ నాయకుడు పూదరి హరీష్, జిల్లా ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి డోంగ్రి నీలయ్య, సీనియర్ నాయకుడు డోంగ్రి మల్లయ్య, వార్డు సభ్యులు నాయి సంతోష్, జె. సంతోష్, వేల్పుల ధర్మయ్య, వెంకటి, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అన్నవరం సత్యదేవుడి గిరి ప్రదక్షిణకు సర్వాంగ సుందర ఏర్పాట్లు – భక్తుల సేవే నా ధ్యేయం : పాలచర్ల నాగేంద్ర చౌదరి



కాకినాడ జిల్లా, అన్నవరం, నవంబర్ 23 : కలియుగ ప్రత్యక్ష దైవం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి గిరి ప్రదక్షిణకు అన్నవరం దేవస్థానం సర్వం సిద్ధం చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అందులో భాగంగా సోమవారం అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చక్రధరరావు, ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ రామకృష్ణ, దేవస్థానం సిబ్బందితో కలిసి గిరి ప్రదక్షిణ రూట్ మ్యాప్ అంతా స్వయంగా పరిశీలించారు. అనంతరం నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మంగళవారం అనగా నవంబర్ 24వ తేదీ ఉదయం 8 గంటలకు సత్యదేవుడి రత్నగిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. భక్తులు నడిచే దారిలో గడ్డి కూడా వేయడం జరిగిందని, బిస్కెట్స్, అల్పాహారం, తాగునీరు, కూల్ డ్రింక్స్ ఇలా అన్ని రకాలుగా అన్నవరం దేవస్థానంతో పాటు తాను కూడా తన వంతు ఏర్పాట్లు చేస్తున్నానని తెలిపారు. గిరి ప్రదక్షిణతో పాటు సత్యదేవుడి రథోత్సవం కూడా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ పవిత్ర కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కూడా ఆహ్వానించానని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. భక్తులందరూ ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని సత్యదేవుడి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

మంత్రతంత్రాల పేరుతో భారీ మోసాలు.. ఐదుగురు నిందితుల అరెస్ట్

డబ్బులు రెట్టింపు చేస్తామంటూ అమాయకుల నుంచి లక్షలాది రూపాయల వసూలు..

రాష్ట్రవ్యాప్తంగా 24 మంది బాధితులు

రూ.3.74 లక్షల నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం



ఆదిలాబాద్ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): మంత్రతంత్రాలు, పూజల పేరుతో అమాయక ప్రజలను నమ్మించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠాను ఇచ్చోడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు చెందిన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.3.74 లక్షల నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ముఠా చేతిలో 24 మంది మోసపోయినట్లు విచారణలో వెల్లడైందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు.

రూ.3 లక్షలతో వెళ్లగా.. బలవంతంగా లాక్కొని పరారీ

ఇచ్చోడ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి-44 సమీపంలోని టీ.జీ.డబ్ల్యూ.ఆర్.జే.సీ పాఠశాల వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి సమీపంలో ఈ నెల 19న ఈ మోసం చోటుచేసుకుంది. ఫిర్యాదుదారుడు తోకల రాజు తన పరిచయస్తుడు శ్రీపతి శంకర్‌తో కలిసి వారం రోజుల క్రితం పని నిమిత్తం ఆదిలాబాద్‌కు వచ్చిన సమయంలో బక్కన్న, ఆత్రం పరశురాం, నౌగాడే శేఖర్, మండలి శైలేష్ అనే నలుగురు పరిచయమయ్యారు. తమకు మంత్రతంత్రాలు తెలుసని, పూజల ద్వారా ఒక రూపాయి నోటును పది రూపాయలుగా మార్చగలమని నమ్మించారు. ఈ క్రమంలో శ్రీపతి శంకర్ ఫోన్ నంబర్ తీసుకున్నారు. ఈ నెల 19న బక్కన్న ఫోన్ చేసి డబ్బులు తీసుకొని రావాలని సూచించాడు. అనంతరం ఇచ్చోడకు చేరుకున్నామని, అండర్ బ్రిడ్జి వద్దకు రావాలని చెప్పడంతో డబ్బులు రెట్టింపు అవుతాయనే ఆశతో తోకల రాజు, శ్రీపతి శంకర్ రూ.3 లక్షల నగదుతో అక్కడికి వెళ్లారు. అక్కడ బక్కన్న, శేఖర్ నగదు చూపించాలని కోరారు. రాజు డబ్బులు చూపిస్తున్న సమయంలో ఇద్దరూ కలిసి బలవంతంగా రూ.3 లక్షలు లాక్కొని, బాధితులపై దాడి చేసి మిగతా నిందితులతో కలిసి కారులో పరారయ్యారు. నిందితులు పారిపోతున్న సమయంలో బాధితుడు ఒకరి ఫొటోను తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరించాడు. మరుసటి రోజు బాధితులు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బ్యాగులు మార్చి.. మరోసారి డబ్బుల కోసం ఒత్తిడి

ఈ ముఠాలో ప్రధాన నిందితుడిగా గుర్తించిన ఆత్రం పరశురాం గతంలోనూ మంత్రతంత్రాలు, పూజల పేరుతో ప్రజలను మోసం చేసేవాడని ఎస్పీ తెలిపారు. తనకు మంత్రశక్తులు ఉన్నాయని, పూజల ద్వారా డబ్బులను రెండు రెట్లు, నాలుగు రెట్లు చేస్తానని నమ్మించేవాడు. అనంతరం బక్కన్నతో కలిసి మోసాలకు పాల్పడాలని పథకం రూపొందించుకొని, బక్కన్న బంధువులైన శేఖర్, శైలేష్‌లను కూడా ముఠాలో చేర్చుకున్నట్లు విచారణలో వెల్లడైంది. బాధితుల నుంచి నగదు తీసుకున్న తర్వాత పూజలు చేస్తున్నట్లు నటించి, అసలు నగదు ఉన్న బ్యాగులను తెల్ల కాగితాలు లేదా చిన్నపిల్లలు ఆడుకునే బొమ్మ నోట్లతో నింపిన బ్యాగులతో మార్చేవారు. ఐదు నుంచి పది రోజుల వరకు బ్యాగులు తెరవకూడదని చెప్పి పంపించేవారు. బాధితులు తిరిగి ప్రశ్నిస్తే పూజ విఫలమైందని, మరోసారి పూజలు చేయాలని, మరింత డబ్బు తీసుకురావాలని చెప్పి మళ్లీ మోసాలకు పాల్పడేవారని పోలీసులు వెల్లడించారు.

పలు జిల్లాల్లో మోసాలు.. ఎనిమిది కేసుల నమోదు

మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, నిజామాబాద్, ఆసిఫాబాద్, కామారెడ్డి తదితర జిల్లాల్లో పలువురిని మోసం చేసినట్లు ప్రధాన నిందితుడు విచారణలో వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను నలుగురు సభ్యులు పంచుకొని సొంత అవసరాలు, కార్ల ఈఎంఐలు, ఇంటి నిర్మాణం, జల్సాలకు వినియోగించినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఇచ్చోడ, ఉట్నూర్, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్లలో మొత్తం ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఉట్నూర్‌లో రెండు, ఇంద్రవెల్లిలో ఐదు, ఇచ్చోడలో ఒక కేసు ఉన్నాయి. ఈ కేసుల్లో పది మంది బాధితులు ఉన్నట్లు గుర్తించగా, రాష్ట్రవ్యాప్తంగా 24 మంది ఈ ముఠా చేతిలో మోసపోయినట్లు వెల్లడైందని తెలిపారు. ఆత్రం పరశురాం (40) -- గిన్నెర గ్రామం, ఇంద్రవెల్లి మండలం, మండలి బక్కన్న (47) -- శాంతినగర్ కాలనీ, ఇంద్రవెల్లి.నౌగాడే శేఖర్ (39) -- అర్జుగూడ కాలనీ, వాంకిడి మండలం, మండలి శైలేష్ (27) -- బస్టాండ్ ప్రాంతం, కెరమెరి మండలం, షేక్ అలీం (36) -- బజార్ మేలా కాలనీ, సిర్పూర్ (యు) మండలం, నిందితుల నుంచి రూ.3,74,000 నగదు, మూడు కార్లు, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్ రమేష్, గుడిహత్నూర్ ఎస్ఐ ఎల్. శ్రీకాంత్, ఇచ్చోడ ఎస్ఐ కె. విష్ణు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. మంత్రతంత్రాలు, పూజల పేరుతో డబ్బులు రెట్టింపు చేస్తామని చెప్పే వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని సూచించారు. అత్యాశకు పోయి కష్టపడి సంపాదించిన డబ్బులను కోల్పోవద్దని, ఇలాంటి మోసాలకు ఎవరైనా పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ విష్ణు ప్రకాష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి



బాల్యవివాహాల ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమష్టిగా బాధ్యత తీసుకొని కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో బాల్యవివాహాల ముక్త్ భారత్ 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన ప్రచార గోడ ప్రతులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, చిన్న వయసులోనే అనేక సామాజిక, ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 18 ఏళ్లు నిండని బాలికలకు, 21 ఏళ్లు నిండని బాలురకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, బాల్యవివాహాల నిషేధ చట్టం--2006 ప్రకారం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూప, బాలల సంరక్షణ అధికారి మహేష్, ఎయిడ్స్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త సంతోష్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి జన్మదినం సందర్భంగా నారాయణ సేవ

అనంతపురం నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): భగవాన్ సత్యసాయిబాబా వారి 101 జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వఆస్పత్రి వద్ద నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారులి ఈరోజు రెండు పూటలా వివిధ రకాల పిండి వంటలతో నారాయణ సేవ కార్యక్రమాన్ని నిర్వహించామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా విజయ సాయికుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో ఆయన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని విద్య వైద్యం తాగునీరు కల్పించి ఎంతోమందికి సహాయపడ్డారని భగవాన్ సేవలే మాకు స్ఫూర్తి అని ఆయన స్ఫూర్తితో గత 36 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు ఈరోజు నారాయణ సేవ కార్యక్రమానికి సత్యసాయి భక్తులు శ్రీమతి & శ్రీ విజయలక్ష్మి శాస్త్రి , గురు జ్యోతిష్యాలయం వ్యవస్థాపకులు రఘు గురూజీ బెంగళూరు చెందిన హేమలత , నర్మదా ట్రస్ట్ భాన లింగ ట్రస్ట్ వ్యవస్థాపకులు రాఘవేంద్ర తదితరులు ఆర్థిక సాయం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయ భాస్కర్ రెడ్డి రాజు శేషయ్య నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

ఏలేశ్వరంలో వైసీపీ కౌన్సిలర్లకు ముద్రగడ గిరిబాబు ఘన సత్కారం

బదిరెడ్డి ఆశాలత గోవింద్ నివాసంలో నూతన కౌన్సిలర్లకు శాలువాలు, పూలమాలలతో సత్కారం

ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చిన ముద్రగడ గిరిబాబు, బదిరెడ్డి ఆశాలత గోవింద్





ఏలేశ్వరం, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా వైసీపీ తరపున విజయం సాధించిన ఏడుగురు కౌన్సిలర్లు జువ్విన వీర్రాజు వీర్రాఘవమ్మ, కాగితాల నాగలక్ష్మి చిరంజీవి, రాచర్ల సరస్వతి రమేష్, కోరాడ రామలక్ష్మీ ప్రసాద్, సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు, పలివెల ఆదిలక్ష్మి నూకరాజులకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు ఘనంగా సత్కరించారు. వైసీపీ చైర్‌పర్సన్ అభ్యర్థి బదిరెడ్డి ఆశాలత గోవింద్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కౌన్సిలర్లకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు, బదిరెడ్డి ఆశాలత గోవింద్ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని నూతన కౌన్సిలర్లకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, దలే కిషోర్, దేగల చంద్రమౌళి, లోగీసు శేఖర్, బత్తిన శ్రీనివాస్, దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఒమ్మంగిలో ఘనంగా 30వ వార్షిక కార్తీక వన సమారాధన

శివ కేశవ సాయి సత్సంగం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం..

10 వేల మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ



ప్రత్తిపాడు, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలోని గోపాల చెరువు వద్ద చీకటి తోటలో శివ కేశవ సాయి సత్సంగం కమిటీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహకారంతో 30వ వార్షిక కార్తీక వన సమారాధనను ఘనంగా నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేసి అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఒమ్మంగితో పాటు పరిసర గ్రామాలైన రాచపల్లి, ఉత్తరకంచి, లంపకలోవ, రౌతుపాలెం, పెద్దిపాలెం తదితర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శివ కేశవ సాయి సత్సంగం కమిటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజనాలకు విశేష ప్రాముఖ్యత ఉందని అన్నారు. గ్రామ ప్రజల సహాయ సహకారాలతో 30వ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్తీక వన సమారాధనలో సుమారు 10 వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

వైభవంగా ఆత్మకూరు పురపాలిక సంఘం చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్స్ ప్రమాణస్వీకార వేడుక

ముఖ్య అతిథిగా హాజరైన .శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి





ఆత్మకూర్ శ్రీశైలం నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): నంద్యాల టర్నింగ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన ఎన్డీయే శ్రేణులు, చైర్మన్ ఆవుల గోవింద రాజులు తో సహా ప్రమాణస్వీకారం చేసిన ఎన్డీయే కూటమి కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ 29వ వార్డు కౌన్సిలర్ రాజమత్ ఖాజా వైస్ ఖర్ని ఏకగ్రీవ ఎన్నిక, నూతన పాలకవర్గం మున్సిపాలిటీ ప్రజానికానికి మెరుగైన సేవలందిస్తూ.. తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్ష, ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషిచెద్దామని పిలుపు, రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని వెల్లడి.. ఇప్పటికే కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టామని వెల్లడి. పట్టణంలో పచ్చదనం, పార్కుల అభివృద్ధి చేపడుతామని హామీ, సంక్షేమం, అభివృద్దే ఎన్డీయే కూటమి ప్రధాన ధ్యేయం అని వెల్లడించి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ప్రత్తిపాడు కూటమి సర్పంచ్ అభ్యర్థిగా మదినే కనక మహాలక్ష్మి దొరబాబు నామినేషన్

భారీ జనసందోహం మధ్య ర్యాలీగా తరలివెళ్లి నామినేషన్ దాఖలు

గ్రామ అభివృద్ధి కోసం కనకమహాలక్ష్మి దొరబాబుని గెలిపించండి

వనపర్తి బద్రి, కొమ్ముల కన్నబాబు, యాళ్ల విశ్వేశ్వరరావు, శెట్టిబత్తుల వీరబాబు





ప్రత్తిపాడు, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన అభ్యర్థిగా మదినే కనక మహాలక్ష్మి దొరబాబు నిలిచారు. సోమవారం భారీ జనసందోహం మధ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మదినే కనక మహాలక్ష్మి దొరబాబు మాట్లాడుతూ.. తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ప్రత్తిపాడు గ్రామ అభివృద్ధికి కృషి చేసి, గ్రామ రూపురేఖలు మార్చేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఎంపీపీ యాళ్ల మంగాదేవి, యాళ్ల జగదీష్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్ వనపర్తి బద్రి, రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, మాజీ సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ శెట్టిబత్తుల వీరబాబు మాట్లాడుతూ.. ప్రత్తిపాడు గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని మదినే కనక మహాలక్ష్మి దొరబాబుకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కూటమి నాయకులు మూరా వరప్రసాద్, శెట్టిబత్తుల నాని, పోలిశెట్టి శ్రీనివాస్, రావూరి తాతాజీ, చిలకమర్తి భద్రం, గనిశెట్టి వీరబాబు, గనిశెట్టి శివ, గుజ్జా ప్రసాద్, నయిశెట్టి ఈశ్వరరావు అండ్ బ్రదర్స్, జొన్నపల్లి మురళీ, జొన్నపల్లి శ్రీను తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలవలేమని తెలిసీ, రాష్ట్రంలో చిచ్చు పెట్టాలన్న దురాలోచనతోనే వైసీపీ ఎన్నికల బరిలో నిలిచింది : ప్రత్తిపాటి

ప్రజలు కొట్టుకుచావాలన్న లక్ష్యంతో జగన్ ఎన్నికల్లో హింసను ప్రేరేపించాడు

ఏపీలో ఆందోళనలు జరుగుతుంటే.. తాను మాత్రం ప్యాలెస్ లో సంతోషంగా గడపాలనుకున్నాడు

రాష్ట్రాన్ని ఫ్యాక్షన్ అడ్డాగా మార్చాలన్న జగన్ ఆశలు నెరవేరలేదు

ఏ ఎన్నికలైనా వైసీపీకి పరాభవమేనని ప్రజలు మరోసారి నిరూపించారు

స్థానిక వైసీపీ నాయకులు రీల్స్, మీమ్స్ కే పరిమితమని ప్రజలకు అర్థమైంది

గతపాలకుల అనాలోచిత నిర్ణయాన్ని సరిచేసి, మూడు గ్రామాల్ని మున్సిపాలిటీ నుంచి వేరుచేశాం.

మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ప్రజల రుణం తీర్చుకోవాలి

చిలకలూరిపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, జనసేన, బీజేపీ నాయకులు

రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి. సంక్షేమం : ఎంపీ లావు

చిలకలూరిపేట నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): 48 వార్డులకు గాను, 46 స్థానాల్లోకూటమి అభ్యర్థుల్ని గెలిపించిన పట్టణ ప్రజలు మాపై పెద్ద బాధ్యత ఉంచారని, పట్టణాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపాలిటీ నూతన కార్యవర్గం ఇకపై నిబద్ధతతో పనిచేస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడూ లేనంతగా కూటమి శ్రేణులు కష్టపడి చరిత్ర మెచ్చే భారీ విజయం సాధించారని, రికార్డుస్థాయిలో కౌన్సిలర్లను గెలవడం, నిజంగా ప్రజావిజయమేనని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.సోమవారం చిలకలూరిపేట మున్సిపాలిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. తొలుత ఎమ్మెల్యే ప్రత్తిపాటి నివాసం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు కూటమి శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఉమ్మడి గుంటూరు జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ జనసేన ఇన్ చార్జ్ తోట రాజారమేశ్, చైర్ పర్సన్ శ్రీమతి తోట రాజరాజేశ్వరి, వైస్ చైర్ పర్సన్ కొత్తా కుమారి, కౌన్సిలర్లు కూటమి శ్రేణులు, ప్రజలతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం ముగిశాక ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు, గాదె వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు.

ఎన్నికల్లో గెలవలేమని తెలిసీ.. రాష్ట్రంలో చిచ్చు పెట్టాలన్న దురాలోచనతోనే బరిలో నిలిచారు.

24 ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో దిక్కుతోచని స్థితిలో పడిపోయిన గొడ్డలిపార్టీ, ప్రజల్లో తమ ఉనికిని కాపాడుకునేందుకు సోషల్ మీడియాలో వీరంగం వేస్తోందని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు మాత్రమే పరిమితమైన వైసీపీ నాయకులు, ప్రజలకు దూరంగా, ప్రచారానికి దగ్గరగా కాలక్షేపం చేస్తున్నారన్నారు. ప్రజలు తమను గెలిపించరని తెలిసీ.. కేవలం రాష్ట్రంలో చిచ్చు పెట్టాలన్న ఏకైక దురాలోచనతోనే వైసీపీ ఎన్నికల బరిలో నిలిచిందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. కుట్రలు, కుతంత్రాలు తప్ప, ప్రజాక్షేమం, రాష్ట్రాభివృద్ధి పట్టని ఏకైక నాయకుడైన జగన్.. రాష్ట్రంలో ప్రజలు కొట్టుకు చచ్చేలా, ఎన్నికల్లో హింసను ప్రేరేపించడానికి చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాడని ప్రత్తిపాటి తెలిపారు. ప్రజలు తమలో తాము కొట్టుకొని, ప్రభుత్వం అస్థిరపడాలన్న జగన్ ఆశలు నెరవేరలేదన్నారు. రాష్ట్రంలో చిచ్చుపెట్టి, తాను మాత్రం బెంగుళూరు ప్యాలెస్ లోసంతోషంగా కాలక్షేపం చేయాలనుకున్న జగన్ కుయుక్తుల్ని కూటమిప్రభుత్వం ఆదిలోనే తుంచేసిందన్నారు.

వైసీపీ రాజకీయమంతా రీల్స్.. మీమ్స్ కే పరిమితం.

స్థానిక వైసీపీ నాయకులు ఐదేళ్లు నియోజకవర్గాన్ని దోచేసి, ప్రజల జీవితాలతో ఆటలాడుకున్నారని, ప్రశాంతమైన నియోజకవర్గంలో కొత్త విష సంస్కృతి తీసుకొచ్చారని ప్రత్తిపాటి మండిపడ్డారు. రాజకీయ ప్రతిష్ట పెంచుకోవాలి.. తమ అధినేత మెప్పు పొందాలన్న ఆలోచన తప్ప.. వారికి ప్రజల సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం అవగాహన లేదన్నారు. వారి రాజకీయమంతా రీల్స్, మీమ్స్ కే పరిమితమని, ఈ వాస్తవాన్ని పేట ప్రజలు గ్రహించారు కనుకే.. వారి సానుభూతి డ్రామాలు రక్తికట్టలేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నామినేషన్లు అడ్డుకున్నారు.. పోటీలో నిలబడనీయలేదని డ్రామాలాడేవారు... తాము గెలిచిన చోట ఎలా గెలిచారో చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తాము అదిచేస్తాం..ఇది చేస్తామని వీరంగం వేసేవారు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని, తాము తలుచుకుంటే వారెవరూ ప్రశాంతంగా ప్రజల్లోకి రాలేరని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఏ ఎన్నికలైనా, అవి ఏ పద్ధతిలో జరిగినా...వైసీపీకి అవమానం, పరాభవమే మిగులుతుందని, ప్రజా తిరస్కారం ఆ పార్టీకి బాగా అలవాటైందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు.

గత పాలకుల అనాలోచిత నిర్ణయాన్ని సరిచేసి మూడుగ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా గుర్తించాం

మూడు గ్రామాల ప్రజల కోరికకు విరుద్ధంగా గత వైసీపీ ప్రభుత్వం, ఆనాటి పాలకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాన్ని తాము సరిచేశామని, మూడు ప్రధాన గ్రామాల్ని తిరిగి పంచాయతీలుగా గుర్తించామని ప్రత్తిపాటి తెలిపారు. ఎవరూ చేయలేని దాన్ని, న్యాయపరమైన అడ్డంకులు అధిగమించి తాము సరిచేశామన్నారు. తాను ఉన్నంతకాలం మూడు గ్రామాలు పంచాయతీలుగానే ఉంటాయని, పట్టణం పట్టణంగానే ఉంటుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

ప్రజల రుణం తీర్చుకునే గొప్ప అవకాశం మరోసారి లభించింది..

2024 ఎన్నికల్లో కూటమికి ప్రజలు 94శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారని, ఆనాటి విజయానికి ఏమాత్రం తీసిపోని విధంగా మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కూటమికి భారీ మెజారిటీ కట్టబెట్టారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. 48కి గాను, 46 వార్డుల్లో కూటమి విజయం సాధించిందని, ఇంతటి ఘన విజయాన్ని అందించిన పట్టణ ప్రజల రుణం తీర్చుకోవడానికి మున్సిపాలిటీ నూతన కార్యవర్గం అన్నివేళలా నిబద్ధతతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజల రుణం తీర్చుకునే గొప్ప అవకాశం, నూతన పాలకవర్గానికి లభించిందని, ప్రతి కౌన్సిలర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ రాజకీయ భవిష్యత్ ను మెరుగుపరుచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట మున్సిపాలిటీ ఏర్పడ్డాక ఇంత భారీ విజయం ఎన్నడూ లేదని, పట్టణ ప్రజల సంతృప్తే లక్ష్యంగా ప్రతి కౌన్సిలర్ స్ఫూర్తిదాయకంగా పనిచేయాలన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిని కొనసాగిద్దాం : ఎంపీ లావు

పార్టీలు, రాజకీయాలకు అతీతంగా పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాలని, కూటమి ప్రభుత్వంలో ఈ పార్ములా రాష్ట్రమంతా అమలవుతుందని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు. రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజా సంక్షేమం, అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అందించిన మెజారిటీ చూసి ఓర్వలేకనే, కొందరు విషప్రచారం చేస్తున్నారని ఎంపీ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారాన్ని ప్రజాసేవకు దక్కిన ప్రతిఫలంగా భావిస్తోందని, ప్రతి నాయకుడు ప్రజాసేవకుడిగానే భావిస్తున్నాడని అందుకే స్థానిక ఎన్నికల్లో కూటమిపార్టీలకు మంచి విజయం దక్కిందని ఎంపీ లావు పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ అబ్జర్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, క్లస్టర్ ఇంచార్జిలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, గట్టా హేమ, రంజిత్, షేక్ మస్తాన్ వలి, స్పెషల్ ఆఫీసర్ లీలా రాణి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డి.ఈ అబ్దుల్ రహీమ్ , మున్సిపల్ కౌన్సిలర్ లు, పట్టణ ప్రముఖులు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి పీస్ కమిటీ సమావేశంలో అధికారుల సూచన

తాసిల్దార్ టి సురేష్ బాబు.

సబ్ ఇన్స్పెక్టర్ కందుల కృష్ణ తిరుపతిరావు.

చెరుకుపల్లి, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చెరుకుపల్లి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (వీ=ూ) టి. సురేష్ బాబు మరియు చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కందుల కృష్ణ తిరుపతిరావు సోమవారం నాడు రాంబట్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం (నామినేషన్ సెంటర్) వద్ద రాంబట్లపాలెం, కుంచలవారిపాలెం గ్రామస్తులతో ప్రత్యేక పీస్ కమిటీ (శాంతి కమిటీ) సమావేశం నిర్వహించారు.



సమావేశంలో అధికారులు.

ఎన్నికల నిబంధనలు: ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమావళిని (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఖచ్చితంగా పాటించాలి. ఎన్నికల ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు గ్రామస్తులందరూ పోలీస్ మరియు రెవెన్యూ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలి.

ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడినా, ప్రలోభాలకు గురిచేసినా లేదా ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పి ఆర్ టి యు కొయ్యూరు మండల నూతన కార్యవర్గం ఎన్నిక ..!

అధ్యక్షుడిగా "వేంపాటి తలుపులు" ఏకగ్రీవం

పి ఆర్ టి యు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ "గోపీనాథ్" వెల్లడి

కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): కొయ్యూరు మండలం పి ఆర్ టి యు నూతన అధ్యక్షుడిగా వేంపాటి తలుపులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పి ఆర్ టి యు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ గోపీనాథ్ తెలిపారు. సోమవారం నర్సీపట్నం పి ఆర్ టి యు కార్యాలయంలో కార్యవర్గ ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ గోపీనాథ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కుంచ రమణ, అల్లూరు జిల్లా కౌన్సిలర్ దామోదర్, గొలుగొండ జనరల్ సెక్రెటరీ ఎ. రమణమూర్తి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వెంపాటి తలుపులు మాట్లాడుతూ తనకు అప్పగించిన పదవిని బాధ్యతగా స్వీకరించి ఉపాధ్యాయులు యొక్క సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటూ తగిన కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులందరికీ నూతన కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



మండల నూతన కార్యవర్గ కమిటీ

పి ఆర్ టి యు కొయ్యూరు మండలం నూతన అధ్యక్షుడిగా వేంపాటి తలుపులు, జనరల్ సెక్రెటరీగా గోరా పంతులు బాబు, గౌరవ అధ్యక్షులుగా గొర్లి బాలకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా నేతల నూకరాజు, ఉపాధ్యక్షులుగా ఎం వరప్రసాద్, ఈదల సతీష్, మహిళా ఉపాధ్యక్షురాలుగా కే వాసంతి, మండల సెక్రెటరీగా కే సత్తిబాబు, జి సింహాచలం, వి వరహాల బాబు, శరభ కుమార్, వై నాయుడు బాబు, కే దుర్గాప్రసాద్, మహిళ కార్యదర్శులు గా ఏ నారాయణమ్మ, ఎల్ సత్య, పి రామలక్ష్మి, జిల్లా కౌన్సిలర్ గా ఎల్ వి వివిఎస్ సతీష్ కుమార్, ఎస్ సుబకమ్మ, పివీఎస్ నారాయణ, పి. వరలక్ష్మి, ఎన్ నారాయణ లను ఏకగ్రీవంగా మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

గ్రామాభివృద్ధి కోసమే బాలారం సర్పంచ్ ఏకగ్రీవం

బాలారం సర్పంచ్ "ఈదల వరలక్ష్మి"



కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): గ్రామ అభివృద్ధి కోసం యువత పెద్దలు రాజకీయాలకు అతీతంగా తనను సర్పంచిగా ఎనిమిది మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బాలరం సర్పంచ్ ఈదల వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం బాలారంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ వార్డ్ మెంబర్లను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ ఈదల వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో నూ మండలంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున గ్రామములో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని సదుద్దేశంతో అందరూ ఏకతాటి పైకొచ్చి ఏజెన్సీలో ఎక్కడా లేని విధంగా బాలారం సర్పంచ్ వార్డు మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని పెద్దలందరూ సహకారం తో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇంతటి ఘన కీర్తిని మిగిల్చిన గ్రామస్థులకు ప్రజలందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మురి కుర్తి అప్పలరాజు, ఎం నాగేంద్ర, అడిగర్ల అబ్బాయి నాయుడు, నీలం రాయుడు, డి రమణమ్మ, మురుకుర్తి ముసలి, కొండబాబు తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీలకు రోజువారీ

కూలి పెంచేందుకు కృషి చేస్తాం

మంచం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థుల విజ్ఞప్తి



దేవనకొండ, నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి కొత్తకాపు వేదవతి, ఆమె భర్త కొత్తకాపు మధుసూదన్ రెడ్డి, పాటిల్ నివేదిత రెడ్డి, ఎంపీటీసీ-2 అభ్యర్థి మొగతాలి బెంజమెన్‌తో పాటు వార్డు మెంబర్ అభ్యర్థులు కుమ్మరోని వంకలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో మంచం గుర్తుకు ఓటు వేసి కొత్తకాపు వేదవతిని సర్పంచ్‌గా గెలిపించాలని, అలాగే వార్డు మెంబర్ అభ్యర్థులను కూడా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కూలీలకు రోజుకు ఎంత కూలి వస్తుందని అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం రూ.200 వస్తోందని వారు తెలిపారు. దీనిపై స్ప

షాపూర్ నగర్ అభివృద్ధికి రూ.1.13 కోట్లతో సీసీ రోడ్లు, టాయిలెట్ల నిర్మాణం శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్ నగర్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1.13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, టాయిలెట్ల నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ షాపూర్ కమ్యూనిటీ హాల్ నుంచి మార్కెట్ వరకు రూ.33 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం, రైతు బజార్ నుంచి కళావతి నగర్ వరకు రూ.65 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణం, షాపూర్ మార్కెట్‌లోని పార్కు వద్ద రూ.15 లక్షల వ్యయంతో ఆధునిక టాయిలెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలు ఉన్నట్లయితే స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. షాపూర్ నగర్ మార్కెట్‌కు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వ్యాపారులు, దుకాణ నిర్వాహకులు, కొనుగోలుదారులు వస్తుంటారని, మార్కెట్‌లో టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం వల్ల వారికి ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కూన రాఘవేందర్ గౌడ్, చౌడ శ్రీనివాస్, నాగిల శ్రీనివాస్, మక్కాల్, చిలుక శ్రీనివాస్, మైను, వైష్ణ రత్నం, శ్యామ్, షకీల్, చాకలి వెంకట్, నందన్ గౌడ్, ప్రభు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం సర్కిల్ లోని వ్యాపారస్తులు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి

కుత్బుల్లాపూర్ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ జోన్, గాజులరామారం సర్కిల్ పరిధిలో వ్యాపారాలు నిర్వహిస్తున్న ట్రేడ్ లైసెన్స్ దారులు తమ ప్రస్తుత ట్రేడ్ లైసెన్స్‌లను 2027 సంవత్సరానికి రెన్యూవల్ చేసుకోవాలని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తెలియజేశారు. కావున, గాజులరామారం సర్కిల్ పరిధిలోని వ్యాపారులు తమ ట్రేడ్ లైసెన్స్‌లను 30.11.2026 లోపు రెన్యూవల్ చేసుకొని జరిమానాలు తప్పించుకోవాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. వ్యాపార కార్యకలాపాలను చట్టబద్ధంగా కొనసాగించేందుకు ప్రతి ట్రేడ్ లైసెన్స్ దారుడు నిర్ణీత గడువులోపు లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని కోరడమైనది. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్‌కు సంబంధించి కార్పొరేషన్ నిర్ణయించిన గడువు, జరిమానాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

30.11.2026 లోపు ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకున్న వారికి ఎటువంటి జరిమానా (0%) విధించబడదు.

01.12.2026 నుండి 31.01.2027 వరకు గడువు దాటిన రెన్యూవల్‌పై లైసెన్స్ ఫీజుకు అదనంగా 25% జరిమానా విధించబడుతుంది.

01.02.2027 నుండి 60 రోజులకు మించి ఆలస్యమైన రెన్యూవల్‌పై లైసెన్స్ ఫీజుకు అదనంగా 50% జరిమానా విధించబడుతుంది.

ప్రజల ఆత్మగీతం ముస్తాదు

నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): బతుకమ్మ పండుగ చుట్టూ తెలంగాణ సంస్కృతి అల్లుకున్నట్టు గౌడ వృత్తి చుట్టూ మానవ జీవితం పెనవేసుకొని ఉన్నది. గౌడ వృత్తి చుట్టూ పరుచుకున్న మానవ సంస్కృతిని అనేక కోణాల్లో, ఆకులోకి కల్లును ఒంపుకున్నంత సహజంగా కవిత్వంలోకి ఒంపిన తొలి గౌడ కవితా సంపుటి శీలం భద్రయ్య ఇటీవల వెలువరించిన 'ముస్తాదు' దేశంలో కులగణన జరుగుతున్న సందర్భంలో శీలం భద్రయ్య వెలువరించిన ఈ 'ముస్తాదు' తెలుగు సాహిత్యంలో చిన్న కదలికను తెచ్చిందనే చెప్పాలి. ఆయా కులాల అస్తిత్వం, ఉత్పత్తులు ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తున్న తీరు, సంస్కృతిని ప్రభావితం చేస్తున్న పద్ధతి, జీవన విధానం అంతా చర్చ పెట్టాల్సిన సందర్భం ఇది. విశ్రాంతి వర్గాలకు, దోపిడీ వర్గాలకు, ఉత్పత్తి కులాలకు, బహుజన వర్గాలకు మధ్య గల అంతరాలను, జీవన వ్యత్యాసాలను దరువు వేసి చెప్పాల్సిన కాలం ఇది. తెలుగు నేల మీద అస్తిత్వ ఉద్యమాలు తారాస్థాయికి చేరుకున్న తరుణంలో ఈ 'ముస్తాదు' నిజంగానే బహుజన వర్గాలకు తేజోవంతమైన కవచం. గౌడ వృత్తి కేంద్రంగా 360 కోణాల్లో సృజించిన మినీ కవిత్వం ఈ 'ముస్తాదు'లో తొంగిచూస్తుంది. ఆత్మగౌరవాన్ని ప్రకటించుకోవడం అస్తిత్వ ఉద్యమాల ప్రాథమిక లక్షణం. అందుకే, ఈ కవి 'కల్లు మా కుల దేవత/ మండువా మా భరతమాత/ తాటి చెట్టు మా జాతి పతాక/ సర్వాయి మా జాతిపిత' అని సగర్వంగా చాటుతున్నాడు. పోకిరి జనాలు కొంతమంది గీత వృత్తిని చులకనగా చూస్తుంటారు. 'కల్లుందా? పిల్లుందా? అని అడగకండి/ మండువాలో 9౯% అమ్మా చెల్లి ఉంది' అని వృత్తికి కుటుంబ మద్దతు ఎంత అవసరమో చెప్తున్నాడు. కల్లు విక్రయంలో సహకరించే మహిళలను ఎలా చూడాలో కూడా చెప్తాడు.

'ముస్తాదు'లో సామాజిక దృక్పథంతో పాటు కవిత్వ దినుసు కూడా ఎక్కువే ఉన్నది. కవితా, శైలి శిల్పాలు, కవి వాడిన ప్రత్యేక జార్గాను, భావచిత్రాలు, ప్రతీకలు కొత్తచూపును ప్రసాదిస్తాయి. 'కల్లు తాగిన వెన్నెల/ నవ్వితే/ చీకటి కూడా చిన్నబోయింది' అంటాడు. ఇక్కడ ప్రాణం లేని వెన్నెలను 'కల్లు తాగింది' అని, అది 'నవ్వింది' అని, 'చీకటి చిన్నబోయింది' అని మానవ లక్షణాలను ఆపాదించిన తీరు అమో ఘం. వెన్నెలకు మత్తును ఆపాదించడం ద్వారా ఒక వినూత్న భావనను సృష్టించాడు కవి. సాధారణంగా స్వచ్ఛంగా, ప్రశాంతంగా ఉండే వెన్నెలకు మత్తును జోడించడం ద్వారా ఒక అసాధారణమైన, ఉల్లాసభరితమైన రూపాన్నిచ్చాడు. నవ్వు ఆనందానికి, ఉత్సాహానికి ప్రతీక. వెన్నెల నవ్వినప్పుడు చీకటి కూడా సిగ్గుపడి, చిన్నబోయిందని చెప్పడం అతిశయోక్తి. ఇది వెన్నెల కాంతి ఎంత శక్తివంతంగా, అద్భుతంగా ఉందో తెలియజేస్తుంది. ముస్తాదు' కవితా సంపుటి గౌడ వృత్తి జీవన చిత్రణకు మాత్రమే పరిమితం కాకుండా, ఆ వృత్తిలోని శ్రమ, సంస్కృతి, ఆత్మగౌరవం, సవాళ్లను లోతుగా ఆవిష్కరించింది. కవి తన అనుభవాలను, ఆ వృత్తిలోని ఆటుపోట్లను ఎంతో ఆర్ద్రంగా, శక్తివంతంగా ఆవిష్కరించిన తీరు, గౌడ వృత్తి పట్ల ఒక సరికొత్త అవగాహనను, గౌరవాన్ని పెంపొందిస్తుంది. ఈ సంపుటి గౌడ వృత్తిలోని ప్రతి అణువును ఆవిష్కరించిన జీవనయాత్ర. ఇందులోని ప్రతి అక్షరం గౌడ వృత్తి పట్ల లోతైన అంతర్దృష్టిని కలిగిస్తుంది. 'ముస్తాదు' కవితా సంపుటి గౌడ వృత్తి జీవనశైలికి ఒక చారిత్రక రికార్డు. సామాజిక అధ్యయనాలకూ ఒక విలువైన వనరు.



హైదరాబాద్ జిల్లాలో సజావుగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ : డా. పుట్ల శ్రీనివాస్



హైదరాబాద్ జిల్లా నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం సజావుగా నిర్వహిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.శ్రీనివాస్ అన్నారు. మిగతా పిల్లలకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్స్ ఇంటింటిని సందర్శించి పోలియో కేంద్రాలలో ఏదైనా అత్యవసర కారణము వలన పోలియో చుక్కలు వేసుకొని పిల్లలకు ఇంటింటి సందర్శన సమయంలో వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్స్, ఇతర అధికారులు పోలియో చుక్కలు వేసుకోని వారికోసం ఇంటింటిని సందర్శించి పర్యవేక్షణ చేశారని తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుల్తాన్ బజార్ పరిధిలోని రత్నానగర్ స్లమ్ ఏరియాలో డా.సాయిబాబా సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ కింగ్ కోటి క్లస్టర్ తో కలిసి స్వయంగా పల్స్ పోలియో చుక్కలు పొందిన చిన్నారులను స్వయంగా పరిశీలించారు. అర్హులైన పిల్లలు ఏదో కారణంతో పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేసుకొని వారిని గుర్తించి పోలియో చుక్కలు వారి ఇంటి దగ్గరనే వేయాలని ఇబ్బందికి సూచించారు. ఏ ఒక్క చిన్నారిని తప్పకూడదని అని, అర్హులైన పిల్లలకు పోలియో చుక్కలు వేసి 100% లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. డా. శ్రీధర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబర్‌పేట్, కుట్టి వెల్లోడి ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమంను ఇంటింటిని సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. 0-5 సంవత్సరం పిల్లలు అంచనా 5,43,235 (ఆదివారం) పోలియో కేంద్రాల ద్వారా 5,11,641 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. అలాగే ఇంటింటి సందర్శనలో భాగంగా 16,611 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. పలు రవాణా మార్గాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాల ద్వారా 2,860 పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. సంచార వైద్య బృందాలు ద్వారా 812 పిల్లలకు కూడా చుక్కలు వేయడం జరిగింది. అలాగే ఇప్పటి వరకు పోలియో చుక్కలు పొందిన పిల్లలు 5,31,924 మొత్తం పోలియో చుక్కల పంపిణీ శాతం 97.92% నమోదు అయినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన 11,311 మంది చిన్నారులకు నిర్దేశించిన గడువు లోపు పూర్తి చేస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత : సీఎం ప్రజావాణి ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి

ప్రజల ఆశలు, నమ్మకాలకు అనుగుణంగా అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

పెండింగ్ అర్జీలపై నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్టులు అందించాలి

ప్రజావాణిలో టోకెన్ విధానం అమలు చేయాలి

ప్రజావాణి నిర్వహణపై జిల్లా కలెక్టర్ కు అభినందనలు.

హైదరాబాద్ జిల్లా నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులకు సూచించారు. సోమవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తో కలిసి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి యొక్క వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రజలు తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో, నమ్మకంతో వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. కేవలం అర్జీలను స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించడంతో బాధ్యత ముగిసినట్లు భావించరాదని, ప్రతి ఫిర్యాదుపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, పరిష్కారం దిశగా చొరవ చూపాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులపై సంబంధిత శాఖలు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని, యాక్షన్ టేకెన్ రిపోర్టులు తెప్పించుకుని వాటి పురోగతిని సమీక్షించాలని సూచించారు. పెండింగ్ అర్జీల పరిష్కారానికి సమస్య తీవ్రత, ప్రాధాన్యత ఆధారంగా గడువులు నిర్ణయించుకోవాలని, తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర సమస్యలను వంటి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనవసర జాప్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించరాదని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణం, విద్యుత్, గృహజ్యోతి, డబుల్ బెడ్ ఇండ్లు, వివిధ రకాల పింఛన్ల తదితర విభాగాల్లో పెండెన్సీపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని తగ్గించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో అర్జీదారులు వస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టి, క్రమబద్ధంగా అర్జీల స్వీకరణ చేపట్టాలని అన్నారు. ప్రజలందరికీ తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాభవన్‌లో ఉదయం 9 గంటల నుంచి టోకెన్లు జారీ చేస్తారని, రోజుకు 500 మంది వరకు అర్జీదారుల వినతులను స్వీకరించేలా విస్తృత ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని శాఖలకు చెందిన నోడల్ అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వింటారని, ప్రతి ఒక్కరికీ తమ సమస్యను వివరించేందుకు అవకాశం కల్పిస్తారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహణ, ప్రజలకు కల్పించిన సౌకర్యాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాను అభినందిస్తూ ప్రశంసించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ప్రజావాణి నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు చేసిన సూచనలను అమలు చేస్తానని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 333 అర్జీలు స్వీకరించగా, వాటిలో గృహ నిర్మాణం/2బీహెచ్‌కేకు సంబంధించి 282, ఇతర శాఖలకు సంబంధించి 26, రెవెన్యూ శాఖకు సంబంధించి 25 అర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జితేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ నారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్) అశోక్ చక్రవర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ డాక్టర్ సురేందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అశన్న, ఎస్సీ సంక్షేమ అధికారి ప్రవీణ్, ఎస్టీ సంక్షేమ అధికారి సదానందం, మైనారిటీ సంక్షేమ అధికారి ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 సన్నాహాలను సమీక్షించిన కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



స్పోర్ట్స్ బ్యూరో నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026 కోసం జరుగుతున్న సన్నాహాలను సమీక్షించేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మను చౌదరి హకీంపేటలోని తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల (టీజీఎస్ఎస్)ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖేలో ఇండియా హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ డాక్టర్ పి.రఘుపతి రావు, టీజీఎస్ఎస్ ప్రిన్సిపాల్ ఎం.కల్పన, క్రీడా అధికారి జి.వినోద్ కుమార్‌లతో సమావేశమై సన్నాహాల పురోగతిని మదింపు చేశారు. క్రీడల విజయవంతమైన నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై వారితో చర్చించారు. కొనసాగుతున్న సన్నాహక పనులను వేగవంతం చేయాలని, అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, వసతులు, రవాణా/లాజిస్టిక్స్ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026ను సాఫీగా, సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమన్నారు. ఈ ప్రతిష్టాత్మక జాతీయ క్రీడా పోటీని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్



కుత్బుల్లాపూర్ నవంబర్ 23 (ప్రభాత కిరణమ్ న్యూస్): ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న క్రమంలో నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సుమారు రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న త్రాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో గత 12 ఏళ్లుగా కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రగతి నగర్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లో కూడా మరిన్ని అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, వాటర్ వర్క్స్ జీఎం నాగ పరిమళ, డీఎం రజినీకాంత్ రెడ్డి, మేనేజర్ భాస్కర్, మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ

బైక్ ట్యాక్సీపై వెళ్లేప్పుడు హెల్మెట్ వాడుతున్నారా ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..



నగరాల్లో ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తక్కువ దూరాలకు ప్రయాణించేందుకు బైక్ ట్యాక్సీలు ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గంగా మారుతున్నాయి. మొబైల్ యాప్‌ల ద్వారా నిమిషాల్లోనే బైక్ ట్యాక్సీని బుక్ చేసుకునే అవకాశం ఉండడంతో చాలామంది వీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఈ ప్రయాణాల్లో చాలామంది ఒక ముఖ్యమైన విషయాన్ని పట్టించుకోవడం లేదు. అదే బైక్ ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికులకు అందించే హెల్మెట్ల పరిశుభ్రత. వ్యక్తిగత హెల్మెట్‌ను ఒకరు మాత్రమే ఉపయోగిస్తారు కాబట్టి దాని శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కానీ అద్దెకు ఇచ్చే హెల్మెట్‌ను రోజులో చాలామంది ఉపయోగిస్తుంటారు. దీంతో వాటి పరిశుభ్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

బైక్ ట్యాక్సీ హెల్మెట్‌లలో ఏముంటాయి..?

హెల్మెట్ లోపలి భాగం నేరుగా తల, నుదురు, ముఖానికి తగులుతుంది. ఈ ప్రాంతాల్లో ఏర్పడే చెమట, చర్మంలోని నూనెలు, దుమ్ము కారణంగా హెల్మెట్ లోపలి పొర అపరిశుభ్రంగా మారుతుంది. ఒకే హెల్మెట్‌ను సరైన శుభ్రత పాటించకుండా పలువురు ఉపయోగిస్తే అందులో బ్యాక్టీరియా, శిలీంధ్రాలు పెరిగే అవకాశం ఉంటుంది. 2021లో మైక్రోఆర్గానిజమ్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనంలో నేపాల్‌లో మోటార్‌సైకిల్ ప్రయాణికులు ఉపయోగించే 130 హెల్మెట్లను పరిశీలించారు. వీటిలో మొత్తం 392 రకాల బ్యాక్టీరియా, 346 రకాల శిలీంధ్రాలను గుర్తించారు. వ్యక్తిగత హెల్మెట్లతో పోలిస్తే పలువురు ఉపయోగించే హెల్మెట్లలో సూక్ష్మజీవుల ఉనికి ఎక్కువగా ఉన్నట్లు తేలింది. తరచూ శుభ్రం చేయని హెల్మెట్లలో వీటి సంఖ్య అధికంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు.

ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి..

అపరిశుభ్రంగా, తడిగా ఉండే హెల్మెట్లను తరచూ ఉపయోగించడం వల్ల ఇప్పటికే తల చర్మం లేదా చర్మ సంబంధిత సమస్యలు ఉన్నవారిలో అవి మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా తలపై ఇన్ఫెక్షన్లు, చర్మ సమస్యలు ఉన్నవారు, చర్మ రక్షణ పొర బలహీనంగా ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. అయితే ఒక హెల్మెట్‌పై సూక్ష్మజీవులు ఉన్నంత మాత్రాన దానిని ఉపయోగించినవారికి తప్పనిసరిగా ఇన్ఫెక్షన్ వస్తుందని చెప్పలేమని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో మరింత పరిశోధన అవసరమని చెబుతున్నారు. తరచూ బైక్ ట్యాక్సీల్లో ప్రయాణించేవారు వీలైనంత వరకు సొంత హెల్మెట్‌ను ఉపయోగించడం మంచిది. అలా సాధ్యం కానప్పుడు హెల్మెట్ శుభ్రంగా, పొడిగా, దుర్వాసన లేకుండా ఉందో లేదో పరిశీలించాలి. లోపలి పొర దెబ్బతిన్న హెల్మెట్లను ఉపయోగించకూడదు. హెల్మెట్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సరిపోయే వ్యక్తిగత లోపలి కవర్‌ను ఉపయోగించవచ్చు. తడిగా లేదా మురికిగా ఉన్న హెల్మెట్‌కు బదులుగా మరో శుభ్రమైన హెల్మెట్‌ను అడగాలి.

బైక్ ట్యాక్సీ యజమానులు ఏం చేయాలి..?

హెల్మెట్లను ఉపయోగించిన ప్రతిసారీ పూర్తిగా ఆరబెట్టడం, తయారీ సంస్థ సూచనల ప్రకారం వాటిని శుభ్రం చేయడం, అవసరమైనప్పుడు క్రిమిసంహారక చర్యలు చేపట్టడం బైక్ ట్యాక్సీ నిర్వాహకుల బాధ్యత. అయితే పరిశుభ్రత పేరుతో హెల్మెట్ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదు. హెల్మెట్ తలకు సరిగ్గా సరిపోయేలా ఉండడంతోపాటు పట్టీని గట్టిగా బిగించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, సరైన హెల్మెట్ వినియోగం ప్రాణాలను కాపాడే అవకాశాన్ని ఆరు రెట్లకు పైగా పెంచడంతోపాటు మెదడుకు గాయాలయ్యే ప్రమాదాన్ని 74 శాతం వరకు తగ్గిస్తుంది. కాబట్టి బైక్ ట్యాక్సీ ప్రయాణాల్లో రోడ్డు భద్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రయాణికులు, బైక్ ట్యాక్సీ సేవలందించే సంస్థలు ఇద్దరూ హెల్మెట్ల శుభ్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించినప్పుడే సురక్షితమైన ప్రయాణం సాధ్యమవుతుంది.

రూ.20కే లభించే ఈ కూరగాయతో ఎంతో ఆరోగ్యం చలికాలంలో తప్పక తినాల్సిందే ఎందుకంటే..



చలికాలం వచ్చిందంటే రకరకాల ఆహార పదార్థాలు మనకు అందుబాటులోకి వస్తాయి. ముఖ్యంగా ఈ సీజన్‌లో లభించే కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిలో చిలగడదుంప (స్వీట్ పొటాటో) ప్రత్యేకమైనది. కేవలం రూ.20కే లభించే ఈ దుంపతో రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాల్చిన చిలగడదుంప ముక్కలపై కొద్దిగా చాట్ మసాలా, నిమ్మరసం చల్లుకుని తినడం ఈ సీజన్‌లో తీసుకోగలిగే ఉత్తమమైన ఆహారాల్లో ఒకటి.

కంటిచూపు పెరిగేందుకు..

చిలగడదుంపల్లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. శరీరం దీనిని విటమిన్ ఎ గా మార్చుకుంటుంది. ఒక చిలగడదుంప తినడం ద్వారా శరీరానికి రోజువారీ అవసరమైన బీటా కెరోటిన్‌ను పొందవచ్చు. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కంటి చూపును కాపాడడంలో, జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండడంలోనూ సహాయపడుతుంది. ఇందులో ఉండే పీచు పదార్థం గుండె ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడుతుంది. పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధికి కూడా సహకరిస్తుంది.

బీపీ తగ్గుతుంది..

చిలగడదుంపల్లో పొటాషియం కూడా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే చిలగడదుంపలు శరీరానికి స్థిరమైన శక్తిని అందిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడానికి కారణం కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని ఉడికించి, కాల్చి తినడంతోపాటు కూరలు, వేపుళ్లు, చాట్ వంటి వివిధ రకాల వంటకాల్లోనూ ఉపయోగించుకోవచ్చు.

జాగ్రత్తలు తప్పనిసరి..

అయితే చిలగడదుంపలను అతిగా తినకూడదు. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు, తక్కువ కార్బొహైడ్రేట్లు తీసుకోవాలని వైద్యులు సూచించినవారు, సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగినవారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అవసరమైతే వీటికి దూరంగా ఉండడం మంచిది. ప్రతి ఒక్కరూ తమ శరీర పరిస్థితిని, వైద్యుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలి. చలికాలంలో చిలగడదుంపలను ఆహారంలో చేర్చుకోవచ్చని, అయితే తీసుకునే పరిమాణం విషయంలో తప్పనిసరిగా నియంత్రణ పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రీ డయాబెటిస్ అంటే ఏమిటి.. ఈ దశ నుంచి ఎలా బయట పడాలి నిపుణులు ఏం చెబుతున్నారు..?



ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్‌లో నిర్వహిస్తారు. మధుమేహంపై అవగాహన కల్పించడం, వ్యాధి నివారణ, ముందస్తు గుర్తింపు, చికిత్స ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. 2026 సంవత్సరానికి మధుమేహంపై ముందస్తు చర్యలు అనే ఇతివృత్తాన్ని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ప్రీడయాబెటిస్ గురించి తెలుసుకోవడం ఎంతో అవసరం. రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, టైప్-2 మధుమేహంగా నిర్ధారించే స్థాయికి చేరుకోని పరిస్థితినే ప్రీడయాబెటిస్ అంటారు. ఈ దశలో సాధారణంగా స్పష్టమైన లక్షణాలు కనిపించవు. అందువల్ల చాలామందికి తమకు ఈ సమస్య ఉందనే విషయం కూడా తెలియదు.

ప్రీ డయాబెటిస్ అంటే..

శరీరం రక్తంలోని చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించలేకపోవడం ప్రీడయాబెటిస్‌కు సంకేతం. దీన్ని గుర్తించేందుకు సాధారణంగా హెచ్‌బీఏ1సీ పరీక్ష నిర్వహిస్తారు. గత మూడు నెలల్లో రక్తంలో చక్కెర స్థాయిలు సగటున ఎలా ఉన్నాయో ఈ పరీక్ష తెలియజేస్తుంది. వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల ప్రకారం హెచ్‌బీఏ1సీ విలువ 5.7 శాతం కంటే తక్కువగా ఉంటే సాధారణ స్థాయిగా పరిగణిస్తారు. 5.7 నుంచి 6.4 శాతం మధ్య ఉంటే ప్రీడయాబెటిస్‌గా భావిస్తారు. 6.5 శాతం లేదా అంతకంటే ఎక్కువగా ఉంటే మధుమేహం ఉన్నట్లు సూచిస్తుంది. అయితే ప్రీడయాబెటిస్ ఉందంటే తప్పనిసరిగా మధుమేహం వస్తుందని కాదు. కానీ భవిష్యత్తులో టైప్-2 మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఇది హెచ్చరిస్తుంది. సరైన జీవనశైలి మార్పులతో చాలామందిలో రక్తంలో చక్కెర స్థాయిలను సాధారణ స్థాయికి తీసుకురావచ్చు. అయితే అలా వచ్చినంత మాత్రాన భవిష్యత్తులో మధుమేహం వచ్చే ప్రమాదం పూర్తిగా తొలగిపోయినట్లు కాదు.

బరువు తగ్గడం ముఖ్యం..

అధిక బరువు ఉన్నవారు తమ శరీర బరువులో 5 నుంచి 7 శాతం తగ్గించుకోవడం ద్వారా రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచుకోవచ్చు. ఉదాహరణకు 80 కిలోల బరువున్న వ్యక్తి 4 నుంచి 5.6 కిలోల వరకు తగ్గించుకోవడం మంచి లక్ష్యం. ఇందుకోసం వేగంగా బరువు తగ్గించే పద్ధతులు కాకుండా, క్రమంగా బరువు తగ్గే ఆరోగ్యకరమైన విధానాలను అనుసరించాలి. వారానికి కనీసం 150 నిమిషాల పాటు శారీరక శ్రమ చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. అంటే రోజుకు 30 నిమిషాల చొప్పున వారంలో ఐదు రోజులు వ్యాయామం చేయవచ్చు. వేగంగా నడవడం వంటి సాధారణ కార్యకలాపాలు కూడా ఉపయోగపడతాయి. ఆహారంలో కూరగాయలు, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం, తగినంత ప్రోటీన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తగ్గించాలి. పిండి పదార్థాలను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. తీసుకునే ఆహార పరిమాణంపైనా శ్రద్ధ పెట్టాలి.

వ్యాయామం చేయాల్సిందే..

రోజూ ఒకసారి వ్యాయామం చేయడమే కాకుండా, రోజంతా చురుకుగా ఉండడం కూడా ముఖ్యం. ఎక్కువసేపు కూర్చుని పనిచేసేవారు మధ్యమధ్యలో లేచి నడవడం, మెట్లు ఎక్కడం లేదా కొద్దిసేపు నిలబడి కదలడం అలవాటు చేసుకోవాలి. తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రించుకోవడం కూడా రక్తంలో చక్కెర స్థాయిల నిర్వహణకు తోడ్పడతాయి. క్రమబద్ధమైన నిద్ర వేళలు పాటించడం, రాత్రిపూట ఎక్కువసేపు తెరలను చూడడం తగ్గించడం మంచిది. ప్రీడయాబెటిస్‌గా నిర్ధారణ అయినవారు వైద్యుల సూచన మేరకు నిర్ణీత వ్యవధుల్లో రక్తంలో చక్కెర, హెచ్‌బీఏ1సీ పరీక్షలు చేయించుకోవాలి. జీవనశైలిలో చేసిన మార్పులు ఎంతవరకు ఫలితాన్నిస్తున్నాయో ఈ పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చు. అవసరమైతే వైద్యులు అదనపు చికిత్సను సూచిస్తారు. ప్రీడయాబెటిస్‌ను మధుమేహం వచ్చే ముందు జాగ్రత్త పడేందుకు లభించిన అవకాశంగా భావించి, ఇప్పటి నుంచే బరువు నియంత్రణ, వ్యాయామం, సమతుల ఆహారం, నిద్రపై శ్రద్ధ పెట్టడం ద్వారా టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

భారీ గుమ్మడికాయను పండించిన రైతు.. బరువు ఏకంగా 969 కిలోలు..!

సాధారణంగా గుమ్మడికాయలు మూడు, నాలుగు కిలోల బరువు ఉంటాయి. మహా అయితే కొన్ని గుమ్మడికాయలు 10 కిలోల బరువు తూగుతాయి. అత్యంత అరుదుగా కొన్ని గుమ్మడి కాయలు సుమారుగా 20 కిలోల వరకు బరువు పెరగవచ్చు. కానీ ఆ రైతు (ఖ్మితీఎవతీ) పండించిన గుమ్మడికాయ మాత్రం ఏకంగా 969 కిలోల బరువు ఉంది. అతిపెద్ద గుమ్మడికాయ ను పండించిన రైతుగా ఆయన రికార్డు సృష్టించాడు, వివరాల్లోకి వెళ్తే.. రష్యాకు చెందిన అలెగ్జాండర్ చుసోవ్ అనే రైతు అతిపెద్ద గుమ్మడికాయను పండించి రికార్డు నెలకొల్పాడు. మాస్కోలో జరిగిన భారీ కూరగాయల పోటీల్లో ఆ భారీ గుమ్మడికాయను ప్రదర్శించారు. దాని బరువు ఏకంగా 969 కిలోలు ఉంది. దాంతో అది రష్యాలోనే అతిపెద్ద గుమ్మడికాయగా రికార్డుల్లోకి ఎక్కింది. ఆ భారీ గుమ్మడి కాయను పండించేందుకు ఆరు నెలల కంటే ఎక్కువ సమయం పట్టిందని రైతు చుసోవ్ వెల్లడించారు. నేల, గాలిని వేడిచేసే ప్రత్యేక గ్రీన్ హౌస్‌ను నిర్మించి అందులో జాగ్రత్తగా దీన్ని పండించినట్లు చెప్పారు. ఎరువులు, నీటిని కచ్చితమైన మోతాదులో అందించినట్లు వివరించారు. ఈ పోటీల్లో దాదాపు మూడు వేల మంది కిపైగా రైతులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. కాగా పోటీల్లో 144 కేజీల బరువున్న పుచ్చకాయ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని నిర్వాహకులు వెల్లడించారు.



పాలలో చక్కెర కలుపుకుని తాగితే అనారోగ్యమట చక్కెరే కాదు ఇవి కూడా కలుపొద్దట..!



పాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి..! అయితే ఈ మాట ఒకప్పటి స్వచ్ఛమైన పాలకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటి ప్రిజర్వ్‌డ్ పాలను ఆరోగ్యానికి మంచివి అనలేం. ఎందుకంటే ఈ ప్రిజర్వ్‌డ్ పాలతో కొత్తకొత్త వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. ఈ పాలే ఆరోగ్యానికి మంచివి కాదంటే.. ఈ పాలలో రుచి, తీయదనం కోసం కొందరు వాటికి చక్కెర బెల్లం తేనె (నశీఅవ) లాంటివి కలిపి తీసుకుంటుంటారు. వివిధ రకాల పొడులు కలుపుతారు. అయితే పాలల్లో ఇలాంటివి కలుపుకోవడంవల్ల ఆరోగ్యానికి మరింత ముప్పు వాటిల్లుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరి పాలలో కలుపగూడని ఆ పదార్థాలేమిటో ఇప్పుడు చూద్దాం..

చక్కెర

పాలు తాగే వాళ్లలో చాలామంది అందులో చక్కెర కలుపుకుంటారు. పిల్లలకు కూడా పాలల్లో పంచదార కలిపి తాగిస్తారు. కానీ ఇది ప్రమాదకరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. పాలల్లో పంచదార కలిపితే కేలరీలు మరింత పెరుతాయట. దాంతో ఆ పాలు తాగితే బరువు పెరుగుతారు. ఈ విషయం చాలా మందికి తెలియదు. అందుకే పంచదార కలిపి పాలు తాగుతారు. పాలు, పంచదార కలయిక జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపుతుందట. ఎసిడిటీ, మల బద్ధకం, డయేరియా, పైల్స్ లాంటి సమస్యలు వస్తాయట.

చాక్లెట్ సిరప్

పాల రుచిని పెంచడానికి కొందరు చాక్లెట్ సిరప్ కలుపుకుంటారు. అయితే పాలల్లో చాక్లెట్ సిరప్ కలిపి తాగడం వల్ల శరీరంలో రిఫైన్ చేయని కొవ్వులు పెరుగుతాయి. ఇది కూడా బరువు పెరగడానికి, రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడానికి కారణమవుతుంది. పలురకాల అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది.

కెఫిన్

చాలామంది పాలతో టీ లేదా కాఫీ పౌడర్ కలిపి తాగుతారు. అది కూడా ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కెఫిన్ పాలలో కలిపితే పాలలో పోషకాలను శరీరానికి అందకుండా చేస్తుంది. కెఫిన్ కారణంగా నిద్ర లేమి, హార్ట్ బీట్ పెరగడం, జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

కృత్రిమ స్వీటెనర్స్

ఇక పాలలో తీపి పెరగడానికి కొందరు కృత్రిమ స్వీటెనర్లు వాడతారు. కానీ ఇవి చక్కెరకన్నా ప్రమాదకరమని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కృత్రిమ స్వీటెనర్స్ కలపడం వల్ల వేగంగా బరువు పెరిగే ప్రమాదం ఉంది. కొవ్వులు పెరుగుతాయి. జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి.

మంచినీళ్లు తక్కువ తాగితేనే కాదు మరీ ఎక్కువ తాగినా ఆరోగ్యానికి హానికరమే..!



శరీరం డీ హైడ్రేషన్ కు గురికాకుండా తరచూ మంచి నీళ్లు తాగడం చాలా అవసరం. దాంతో కిడ్నీలు సహా శరీరంలోని సున్నితమైన అవయవాలన్నీ తాజాగా ఉంటాయి. కానీ ఆరోగ్యానికి మంచిది కదా అని అదేపనిగా మంచి నీళ్లు తాగితే అసలుకే మోసం వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీ హైడ్రేషన్ మాత్రమే కాదు, ఓవర్ హైడ్రేషన్ కూడా ఆరోగ్యానికి హానికరమేనని వారు చెబుతున్నారు. మరి ఓవర్ హైడ్రేషన్ వల్ల కలిగే ఆ దుష్ప్రభావాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

ఓవర్ హైడ్రేషన్ దుష్ప్రభావాలు

చాలా మందికి డీహైడ్రేషన్ గురించి తెలుసుగానీ ఓవర్ హైడ్రేషన్ గురించి అంత అవగాహన ఉండదు. పరిమితికి మించి నీరు తాగితే ఈ సమస్య తలెత్తుతుంది. ముఖ్యంగా అథ్లెట్లలో ఇది ఎక్కువ కనిపిస్తుంది. ఓవర్ హైడ్రేషన్ అరుదైన సమస్యే కానీ అథ్లెట్లు తమ సామర్థ్యం పెంచుకునేందుకు నీళు ఎక్కువగా తాగుతారు. శరీరంలో నీరు తగినంత ఉంటే మరింత మెరుగ్గా క్రీడల్లో పాల్గొనవచ్చనేది వారి నమ్మకం. ఈ క్రమంలో శరీరంలో నీరు ఎక్కువై ఎలక్ట్రోలైట్ల (లవణాలు) స్థాయిల్లో మార్పులు వస్తాయి. ముందుగా సోడియం స్థాయి తగ్గిపోతుంది. దీంతో ఆలోచనల్లో స్పష్టత లోపించినట్టు ఉండటం, వాంతులు, కండరాల బలహీనత, పట్టేసినట్టు ఉండటం, తలనొప్పి వంటివి తలెత్తుతాయి. అత్యంత అరుదైన సందర్భాల్లో.. మెంటల్ కన్‌ఫ్యూజన్, ఫిట్స్‌తోపాటు కోమాలోకి కూడా వెళ్లొచ్చు. ఈ సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే నీరు తాగే విషయంలోనూ నియంత్రణ పాటించాలని వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా గంటకు ఒక లీటరుకు మించి నీటిని తాగకూడదని అంటున్నారు. ఈ పరిమితికి లోబడి ఉంటే శరీరంలోని అదనపు నీటిని తొలగించడానికి కిడ్నీలకు తగినంత సమయం దొరుకుతుంది. దాంతో శరీరంలోని ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ ఆరోగ్యకర స్థాయిలో కొనసాగుతుంది. ఇదిలావుంటే ఓవర్ హైడ్రేషన్‌తో ఇన్‌ఫ్లమేషన్ తలెత్తిన సందర్భాల్లో పాటించాల్సిన కొన్ని చిట్కాలు ఉన్నాయి. పసుపు, అల్లం, ఆకు కూరలు, ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్, టమాటాలు, విత్తనాలు, గింజలు, గ్రీన్ టీతో ఈ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించుకోవచ్చు.

కొందరు పిల్లలు చిన్నతనం నుంచే గణితంలో నైపుణ్యం కలిగి ఉంటారు, కొందరు ఉండరు.. ఎందుకు..?



కొంతమంది పిల్లలకు గణితం నేర్చుకోవడం తోటి పిల్లలతో పోలిస్తే చాలా కష్టంగా ఉంటుంది. ఎంత సాధన చేసినా, ఉపాధ్యాయులు వివరించినా, ఇతర పిల్లలు సులభంగా పరిష్కరించే సమస్యలను వీరు పరిష్కరించలేకపోతుంటారు. దీనికి సంఖ్యలపై అవగాహన లేకపోవడమే కాకుండా, మెదడు ఆలోచించే విధానంలో తేడాలు కూడా కారణం అవుతాయని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ పరిశోధకుల తాజా అధ్యయనం వెల్లడించింది.

ఈ పరిస్థితిని ఏమంటారు..?

గణిత సమస్యలను పరిష్కరించడంలో నిరంతరం ఇబ్బందిపడే ఈ పరిస్థితిని అభివృద్ధి సంబంధిత డిస్కాల్కులియా అంటారు. జే న్యూరోసైన్స్ పరిశోధనా పత్రికలో ప్రచురితమైన ఈ అధ్యయనంలో 8 నుంచి 10 ఏళ్ల మధ్య వయసున్న 68 మంది పిల్లలను పరిశీలించారు. గణిత ప్రశ్నలకు సమాధానాలు కనుగొనేందుకు పిల్లలు ఎలాంటి పద్ధతులను ఉపయోగిస్తున్నారు, అవసరమైనప్పుడు వాటిని మార్చుకోగలుగుతున్నారా అనే అంశాలను పరిశోధకులు విశ్లేషించారు.

పిల్లలు ఎలా ప్రవర్తిస్తారు..

కొంతమంది పిల్లలు సంఖ్యలను ఒక్కొక్కటిగా లెక్కించి సమాధానం కనుగొంటారు. మరికొందరు తెలిసిన గణిత సంబంధాలను ఉపయోగించి వేగంగా పరిష్కరిస్తారు. ప్రశ్న కష్టతరమైనప్పుడు సరైన పద్ధతిని ఎంచుకోవడం ముఖ్యం. అయితే డిస్కాల్కులియా ఉన్న పిల్లలు ఒక పద్ధతి నుంచి మరో పద్ధతికి మారడానికి ఎక్కువ సమయం తీసుకున్నారని పరిశోధకులు గుర్తించారు. ప్రశ్నల కఠినత మారినప్పుడు దానికి అనుగుణంగా స్పందించడంలోనూ ఇబ్బందిపడ్డారు. కాలక్రమేణా మెరుగైన పద్ధతులను ఎంచుకోవడంలో ఇతర పిల్లల మాదిరిగా పురోగతి చూపలేదని అధ్యయనం తెలిపింది.

పిల్లల మెదడులోనే తేడాలు..

పిల్లల మెదడు కార్యకలాపాలను పరిశీలించినప్పుడు కూడా ప్రత్యేకమైన తేడాలు కనిపించాయి. ఈ కార్యకలాపాల నమూనాల ఆధారంగా పిల్లలు ఎంత సమర్థవంతంగా లెక్కలు వేస్తారు, సమస్యను పరిష్కరించే పద్ధతులను ఎంత సులభంగా మార్చుకుంటారు అనే విషయాలను అంచనా వేయగలిగారు. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, పరిస్థితులకు అనుగుణంగా ఆలోచనలను మార్చుకునే సామర్థ్యం కూడా గణితాన్ని నేర్చుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ మానసిక సామర్థ్యాలను కార్యనిర్వాహక సామర్థ్యాలు అంటారు. అయితే డిస్కాల్కులియా ఉన్న పిల్లలందరిలోనూ ఒకే రకమైన సమస్య ఉండదని పరిశోధకులు స్పష్టం చేశారు. ఒక్కో పిల్లవాడిలో వేర్వేరు మానసిక ప్రక్రియలు, మెదడు కార్యకలాపాలకు సంబంధించిన ఇబ్బందులు ఉంటాయి. మెదడులో కనిపించిన తేడాలే ఈ సమస్యకు ప్రత్యక్ష కారణమని అధ్యయనం నిరూపించలేదు. అయినప్పటికీ, పిల్లలు సరైన సమాధానం చెబుతున్నారా అనే విషయంతో పాటు, సమస్యను ఎలా పరిష్కరిస్తున్నారు, కష్టతరమైన ప్రశ్నలకు ఎలా స్పందిస్తున్నారు అనే అంశాలను పరిశీలించడం ద్వారా ఈ సమస్యను ముందుగానే గుర్తించి, తగిన సహాయం అందించవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

ఐసిఐసిఐ బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా 4 బ్యాంకులపై ఆర్‌బీఐ భారీ జరిమానా



రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు.. దేశంలోని నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంది. నియంత్రణ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా నాలుగు బ్యాంకులపై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం తెలిపింది. ఈ బ్యాంకులు కొన్ని బ్యాంకింగ్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయి. దీని కారణంగా ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంది. 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్', 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి 'క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల జారీ, ప్రవర్తన'పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకుబ్యాంక్‌కు రూ. 97.80 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

బ్యాంక్ ఆఫ్ బరోడా:

'బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు' 'బ్యాంకుల్లో కస్టమర్ సేవ'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ. 61.40 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ మరో ప్రకటనలో తెలిపింది.

ఐడీబీఐ బ్యాంకుకు 31 లక్షల జరిమానా

కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పొందిన వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం స్వల్పకాలిక రుణాల కోసం వడ్డీ సబ్సిడీ పథకంపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ లిమిటెడ్‌పై కేంద్ర బ్యాంకు రూ.31.8 లక్షల జరిమానా విధించింది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు జరిమానా:

కేవైసీ సంబంధిత సూచనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఆర్బీఐ రూ. 31.80 లక్షల జరిమానా విధించింది. అన్ని సందర్భాల్లోనూ జరిమానా నియంత్రణ సమ్మతిలో లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.

ఆర్‌బీఐ పనితీరును పర్యవేక్షిస్తుంది:

రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటుంది. ఆర్‌బిఐ ఇప్పటికే అనేక బ్యాంకులపై ఇలాంటి జరిమానాలు విధించింది..

ఎయిర్‌టెల్ అద్భుతమైన ఆఫర్ కొత్త వై-ఫై కనెక్షన్‌పై రూ.700 తగ్గింపు



మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ తన ప్రీపెయిడ్.. మీరు మీ ఇంటికి లేదా కార్యాలయానికి కొత్త కనెక్షన్ పొందాలని ఆలోచిస్తుంటే, మీకో శుభవార్త ఉంది. భారతదేశపు ప్రసిద్ధ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు గొప్ప ఆఫర్‌తో ముందుకు వచ్చింది. ఇప్పుడు మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం. 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ %కూఅతీవశ్రీ% తన ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌లను ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఆఫర్ గురించి తెలుసుకుందాం.

ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్ ఏమిటి?

ఈ డిస్కౌంట్ కొత్త బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు మాత్రమే అని ఎయిర్‌టెల్ తెలిపింది. మీరు మొదటిసారి ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ఫైబర్ కనెక్షన్ తీసుకొని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే, దానిపై రూ.700 తగ్గింపు పొందవచ్చు.

డిస్కౌంట్ ఎలా పొందాలి?

ఈ ఆఫర్ పొందడానికి మీరు ముందుగా ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా కొత్త బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను బుక్ చేసుకోవాలి. కానీ ఈ సౌకర్యం కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందిస్తుందని గుర్తించుకోండి. అందుకే ముందుగా ఈ సేవ మీ ప్రాంతంలో అందుబాటులో ఉందో లేదో తనిఖీ చేయండి.

ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ఫైబర్ ఫీచర్లు:

ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ఫైబర్ 100 %వీఐూం% నుండి 1 వరకు వేగవంతమైన, నమ్మదగిన ఇంటర్నెట్ వేగాన్ని అందిస్తుంది. దీనిలో కంపెనీ మీకు ఉచిత రౌటర్, ఇన్‌స్టాలేషన్‌ను అందిస్తుంది. కంపెనీ వ్యక్తులే మీ ఇంటికి వచ్చి రౌటర్‌ను వారే ఇన్‌స్టాల్ చేస్తారు. కొన్ని ఎయిర్‌టెల్ ప్లాన్‌లలో అమెజాన్ ప్రైమ్ వీడియో, డిస్నీం హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్ వంటి యాప్‌లకు సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది. ఇది మాత్రమే కాదు, దాని కస్టమర్ కేర్ సర్వీస్ కూడా చాలా చురుగ్గా ఉంటుంది. కంపెనీ కస్టమర్ సపోర్ట్ సర్వీస్ 24/7 యాక్టివ్‌గా ఉంటుంది. ఇది పరిమిత కాల ఆఫర్. ఇది %శ్రూా% సీజన్ 2025 వరకు చెల్లుబాటు అవుతుంది. అందుకే మీరు కొత్త బ్రాడ్‌బ్యాండ్ పొందాలని ఆలోచిస్తుంటే ఇది ఉత్తమ అవకాశం కావచ్చు

వందే భారత్ శతాబ్ది రైళ్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఎంత? రికార్డులు ఉంటాయా



వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు.. భారతీయ రైల్వేలు గత కొన్ని సంవత్సరాలుగా తన సేవలను ఆధునీకరించడానికి, వేగవంతం చేయడానికి అనేక ప్రధాన చర్యలు తీసుకున్నాయి. వీటిలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ వంటి హై-స్పీడ్, ప్రీమియం రైళ్లు ప్రముఖమైనవి. కానీ ఈ విలాసవంతమైన రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? భారతదేశపు మొట్టమొదటి సెమీ-హై స్పీడ్ రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది వంటి రైళ్లలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. అతని సంపాదన ఇటీవల ఆర్టీఐలో వెల్లడైంది. ఈ రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో తెలుసుకుందాం.

వచ్చిన సమాధానం ఏమిటి?

ఈ రైళ్ల నుండి వచ్చే ఆదాయానికి సంబంధించి రైల్వే మంత్రిత్వ శాఖ ఎటువంటి ప్రత్యేక రికార్డులను ఉంచడం లేదని ఆర్టీఐకి సమాధానంగా తెలిపింది. మధ్యప్రదేశ్ నివాసి చంద్రశేఖర్ గౌర్ దాఖలు చేసిన ఆర్టీఐలో గత రెండేళ్లలో వందే భారత్ రైళ్ల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది? వాటి వల్ల లాభమా నష్టమా అని ప్రశ్నించారు. రైళ్ల వారీగా ఆదాయ రికార్డులు నిర్వహించడం లేదని అని రైల్వే మంత్రిత్వ శాఖ బదులిచ్చింది.

ఎన్ని వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి?

ప్రస్తుతం దేశంలోని 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 284 జిల్లాల్లో 100 మార్గాల్లో 102 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పటివరకు రెండు కోట్లకు పైగా ప్రయాణికులు ఈ రైళ్లలో ప్రయాణించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రైళ్లు ప్రయాణించిన దూరం భూమి చుట్టూ 310 రౌండ్లు ప్రయాణించిన దూరం. వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు. ఇది భూమి చుట్టూ మొత్తం ప్రయాణాల సంఖ్యకు సమానం. కానీ ఈ రైళ్ల నుండి వచ్చే మొత్తం ఆదాయం గణన వారి వద్ద లేదని ఆయన అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో దాఖలు చేసిన మరో ఆర్టీఐకి ప్రతిస్పందనగా వందే భారత్ రైళ్లలో మొత్తం 92 శాతానికి పైగా సీట్లు బుక్ అయ్యాయని రైల్వేలు తెలిపాయి. ఇది ప్రోత్సాహకరమైన సంఖ్యగా రైల్వే అధికారులు భావిస్తున్నారు. వందే భారత్ రైళ్లకు ప్రజాదరణ, అధిక బుకింగ్ రేటు ఉన్నప్పటికీ రైల్వే మంత్రిత్వ శాఖ వాటి నుండి వచ్చే ఆదాయానికి ప్రత్యేక రికార్డును నిర్వహించదు.

రైల్వే ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత?

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం 16% వృద్ధితో రూ.92,800 కోట్లకు చేరుకుంటుందని రైల్వేలు అంచనా వేసింది. వందే భారత్‌తో సహా %శూజ%3 క్లాస్, ప్రీమియం రైళ్లకు పెరుగుతున్న డిమాండ్ ప్రయాణికుల ఆదాయంలో పెరుగుదలకు దారితీసిందని రైల్వేలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

ఆ రెండు కంపెనీలను వెనక్కి నెట్టిన టీవీఎస్ ఈవీ మార్కెట్‌లో టీవీఎస్ హవా

భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ మార్కెట్ అమాంతం పెరుగుతుంది. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు భారత మార్కెట్ ఈవీ వాహనాలను లాంచ్ చేస్తున్నాయి. అయితే మార్కెట్‌లో ఎన్ని వాహనాలు వచ్చిన టీవీఎస్, ఓలా, చేతక్ కంపెనీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో తాజా టీవీఎస్ ఈవీ ఓ అరుదైన ఘనతను సాధించింది. ఈ నేపథ్యంలో టీవీఎస్ సాధించిన ఘనత గురించి తెలుసుకుందాం. ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది. అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్ వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని వార్తలు గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో పనితీరు దాని చేతక్ ఈ-స్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఓలా ఎలక్ట్రిక్ కూడా పబ్లిక్ మార్కెట్లో ఏథర్ ఎనర్జీ నుండి పోటీని ఎదుర్కొంటుంది.

ఆటో డ్రైవర్‌తో బేరాలాడిన చాట్‌జీపీటీ చివరిలో అదిరిపోయే ట్విస్ట్



ప్రస్తుత రోజుల్లో పెరిగిన టెక్నాలజీ వల్ల తమ కష్టాలకు చెక్ పెడుతున్నారు. సాధారణంగా మనం ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు భాష అనేది చాలా సమస్యగా మారుతుంది. అయితే ఇలాంటి ఇబ్బందికి చెక్ పెడుతూ ఓ వ్యక్తి చాట్ జీపీటీను ఉపయోగించాడు. అంతేకాదు ఆటో డ్రైవర్‌తో చాట్ జీపీటీ సాయం బేరం ఆడాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన సమయం నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వాటిని రోజువారీ జీవితంలో ఉపయోగించడానికి సృజనాత్మకమైన, ఆశ్చర్యకరమైన మార్గాలను కనుగొంటున్నారు. ఈ-మెయిల్‌లు రాయడానికి, గణిత సమస్యలను పరిష్కరించడానికి ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగించడం విద్యార్థులకు రోజువారీ పనిగా మారింది. భారతదేశంలో ప్రాంతానికి అనుగుణంగా ప్రాంతీయ భాషలు ఉంటాయి. అయితే చదువుకున్న వారు ఇంగ్లిష్‌తో కమ్యూనికేట్ చేసుకున్నా డ్రైవర్లు వంటి వారికి మనం ఏం చెబతున్నామో? అర్థం కాదు. ఈ నేపత్యంలో ఓ ఔత్సాహికుడు ఆటో డ్రైవర్‌తో ఏఐ సాయంతో సంభాషణ స్టార్ట్ చేశాడు. కర్ణాటకలో ఒక కంటెంట్ సృష్టికర్త కన్నడ భాషలో ఆటో ఛార్జీలను బేరసారాలు చేయడానికి ఏఐను ఉపయోగించాడు. ఈ వీడియోను బెంగళూరులో చిత్రీకరించారు. ముఖ్యంగా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో ఆటో డ్రైవర్ కిరాయి రూ.200 చెబితే దాన్ని రూ.100 తగ్గించాలని కోరాడు. తాను విద్యార్థినని, తరచూ ఇదే దారిలో వెళ్తాను అని కన్నడలో ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో అనువదించాడు. ఇలా క్రమేపి ఆటో డ్రైవర్ కిరాయిను రూ.120కు ఫైన్ చేశాడు. ఈ వీడియోపై నెటిజన్లను మిశ్రమంగా స్పందిస్తున్నారు. క్షణాల్లో ఈ వీడియో వైరల్ అయ్యింది

ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా



ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ్ లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా.. కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా..!ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ్ లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు

రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు..



దేశవ్యాప్తంగా ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీలు కూడా పెరిగాయి. మార్చి 2025లో ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీల సంఖ్య 44.63 కోట్లుగా చెబుతున్నారు. 2024-25లో మొత్త లావాదేవీలు 2,356 కోట్లుగా ఉన్నాయి. మరో ఆసక్తికరమైన సమాచారం ఏమిటంటే.. మార్చి నెలలో 20 లక్షల.. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు జరిగాయి. 2024-25లో ఆధార్ ప్రామాణీకరణల సంఖ్య 2,707 కోట్ల మార్కును దాటుతుందని అంచనా. మార్చి చివరి నెలలోనే 247 కోట్ల ఆధార్ లావాదేవీలు జరిగాయి. ఆధార్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రామాణీకరణ పరిమాణం 14,800 కోట్లకు చేరుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన సమాచారం నుండి ఇది వెల్లడైంది.

ఆధార్ ప్రామాణీకరణ అంటే ఏమిటి?

ఆధార్ ప్రామాణీకరణ అనేది వ్యక్తుల ప్రత్యేక గుర్తింపును వారి ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ధృవీకరించే ప్రక్రియ. ఆధార్ పత్రాలు అవసరమయ్యే వివిధ సేవలను యాక్సెస్ చేయడానికి, ఆధార్ పత్రాలను ధృవీకరించడానికి ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వస్తుంది. దాని ద్వారా ఆధార్ ప్రామాణీకరణ జరుగుతుంది. కొన్ని చోట్ల వేలిముద్రల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ కూడా పొందవచ్చు.

కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. రష్మిక స్టన్నింగ్ స్పీచ్

ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు.

జీవితంలో కొన్నిసార్లు విన్ అవుతాం.. కొన్నిసార్లు ఫెయిలవుతాం.. కానీ ప్రతిసారీ నేర్చుకుంటాం. మీ జీవితాలలో మీరు కూడా నేర్చుకుని ఎదగాల--ని ఆకాంక్షించారు రష్మిక మందన్న. -ది దేవరకొండ ఫౌండేషన్- ఆధ్వర్యంలో అచ్చంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో నేషనల్ క్రష్, స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఎంతో స్ఫూర్తిదాయకమైన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను ఎలా స్వీకరించాలో తనదైన శైలిలో వివరిస్తూ విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు. ఈ విద్యా పురస్కారాల వేడుకలో రష్మిక మాట్లాడుతూ.. జీవితం అనేది ఒక నిరంతర ప్రయాణమని, ఇందులో ఎప్పుడూ ఒకేలాంటి ఫలితాలు రావని పేర్కొన్నారు. జీవితంలో మనం చేసే ప్రతి ప్రయత్నంలోనూ కొన్నిసార్లు విజయం సాధిస్తాం.. మరికొన్నిసార్లు ఓటమిని చవిచూస్తాం ... కానీ గెలిచినా, ఓడినా ఏమాత్రం కుంగిపోకుండా ముందడుగు వేయడం చాలా ముఖ్యం అని విద్యార్థులకు హితవు పలికారు. గెలుపోటములు అనేవి తాత్కాలికమేనని.. నిరంతర శ్రమ మాత్రమే మనల్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే క్రమంలో ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకూడదని రష్మిక సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటూ... ఎన్నో సవాళ్లను దాటుకుని ఈ రోజు మెరిట్ స్కాలర్‌షిప్‌లు సాధించిన 180 మంది విద్యార్థులను రష్మిక పేరుపేరునా అభినందించారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి ఇలాంటి వేదికను అందించిన -ది దేవరకొండ ఫౌండేషన్- ప్రయత్నాన్ని మనస్ఫూర్తిగా కొనియాడారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ ఈ వేదికపై విద్యార్థుల విజయాల వెనుక వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని రష్మిక గుర్తుచేశారు. ఈ రోజు పురస్కారాలు అందుకున్న పిల్లలు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తమ తల్లిదండ్రులకు.. గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జీవితంలో ఏ రోజూ నేర్చుకోవడం ఆపకూడదని, ప్రతి ఫెయిల్యూర్ నుంచి ఒక కొత్త పాఠం నేర్చుకుని ముందుకు సాగాలని రష్మిక మందన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ సహా స్థానిక నాయకులు, పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, టీచర్లు పాల్గొన్నారు.



గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు.

శివుడి పాత్రలకు ఆయన మాత్రమే సెట్ అవుతారా? నెట్టింట కొత్త చర్చ!

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమాలో శివుడి పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ఏకంగా రూ. 6 కోట్లు తీసుకున్నట్లు టాలీవుడ్‌లో గట్టి ప్రచారం సాగుతోంది. అయితే ఈ పాత్రకు అంత పెద్ద స్టార్ కంటే, బుల్లితెరపై శివుడిగా జీవించిన మోహిత్ రైనా అయితేనే వంద శాతం పర్ఫెక్ట్ గా సూట్ అయ్యేవాడంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ పోస్ట్‌లు పెడుతున్నారు. ఎన్ని కోట్లు పెట్టి పెద్ద స్టార్లను తెచ్చినా, శివుడు అనగానే అందరికీ గుర్తొచ్చేది మోహిత్ రైనా మాత్రమేనని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఆ వివరాలు చూద్దాం.. 'మహాదేవ్'గా గుండెల్లో నిలిచిన నటుడు: హిందీ సీరియల్ 'దేవోన్ కే దేవ్... మహాదేవ్' లో శివుడిగా నటించిన మోహిత్ రైనాను ఎవరూ అంత సులభంగా మర్చిపోలేరు. ఆయన ఆహార్యం, ఆ గంభీరమైన కటౌట్, భక్తిభావం ఉట్టిపడే ముఖ కవళికలు ఆ పాత్రకు అక్షరాలా సరిపోయాయి. ఇక ఆ సీరియల్ ఎంత పెద్ద సక్సెస్ అయిందో, శివుడిగా మోహిత్ రైనాకు అంతకంటే పెద్ద పేరు వచ్చింది. చిరంజీవి కంటే కూడా అతనే బెస్ట్ అంటున్న ఫ్యాన్స్: గతంలో మెగాస్టార్ చిరంజీవి సైతం 'శ్రీ మంజునాథ' సినిమాలో శివుడిగా అద్భుతంగా నటించి మెప్పించారు. ఆ పాత్ర కూడా జనాలకు బాగా నచ్చింది. అయితే, కొంతమంది ప్రేక్షకులకు మాత్రం శివుడు అనగానే అందరికంటే ముందే గుర్తొచ్చేది ఓన్లీ మోహిత్ రైనా మాత్రమే. ఇక అంతలా ఆయన తన నటనతో, రూపంతో ప్రజల మనసుల్లో గాఢమైన ముద్ర వేశారు. స్టార్ల కంటే క్యారెక్టరే ముఖ్యం: కేవలం క్రేజ్ కోసం, మార్కెట్ కోసం కోట్ల రూపాయలు గుమ్మరించి పెద్ద స్టార్లను పెట్టడం కంటే.. పాత్రకు న్యాయం చేసే నటులను ఎంచుకుంటే సినిమా రేంజ్ వేరేలా ఉంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అక్షయ్ కుమార్ లాంటి పెద్ద స్టార్ కంటే, శివుడి గెటప్‌లో పర్ఫెక్ట్‌గా ఒదిగిపోయే మోహిత్ రైనా లాంటి చిన్న నటుడు 'కన్నప్ప'కు మరింత ప్లస్ అయ్యేవాడనేది ఫ్యాన్స్ అభిప్రాయం. సోషల్ మీడియాలో నెటిజన్ల డిమాండ్ ప్రస్తుతం సోషల్ మీడియా వ్యాప్తంగా ఇదే అంశంపై పెద్ద చర్చ నడుస్తోంది. గ్రాఫిక్స్, భారీ రెమ్యునరేషన్ల కంటే ఆ క్యారెక్టర్‌లో ఉండే పవిత్రత, గాంభీర్యం ప్రేక్షకులకు కనెక్ట్ అవ్వాలని నెటిజన్లు కోరుకుంటున్నారు. అందుకే అక్షయ్ కంటే మోహిత్ రైనా శివుడిగా వచ్చుంటే థియేటర్లలో పూనకాలు ఖాయమని ఫ్యాన్స్ గట్టిగా చెప్తున్నారు. సినిమాలో ఏ పాత్రకైనా నటుడి స్టార్ డమ్ కంటే ఆ రూపం, హావభావాలు కుదరడం చాలా ముఖ్యం. మరి ప్రేక్షకులు కోరుకుంటున్నట్లుగా రాబోయే రోజుల్లో అయినా మన మేకర్స్ స్టార్ల వెనుక పరిగెత్తడం ఆపి, పాత్రలకు సరిపోయే అసలైన నటులకు ఇలాంటి ఐకానిక్ రోల్స్ ఇస్తారో లేదో చూడాలి.



అరుదైన రత్నం నువ్వే .. శ్రీలీలపై మిహికా బజాజ్ ఎమోషనల్ పోస్ట్ వైరల్!



టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోయిన్ శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో మార్మోగుతోంది. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు ఆమెకు బర్త్‌డే విషెస్ చెబుతుండగా, హీరో రానా దగ్గుబాటి సతీమణి మిహికా బజాజ్ చేసిన ప్రత్యేక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీలీలను తన "ఫేవరెట్ గర్ల్" అంటూ సంబోధించిన మిహికా, ఆమె వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, మంచితనంపై ప్రశంసల వర్షం కురిపించారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో శ్రీలీలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిహికా, ఆమెను కేవలం విజయవంతమైన నటిగానే కాకుండా గొప్ప మనసున్న వ్యక్తిగా అభివర్ణించారు. ప్రతి రోజూ నీ చుట్టూ ఉన్నవారికి నువ్వు స్ఫూర్తిగా నిలుస్తావు. నీ కష్టపడే తత్వం, పని పట్ల అంకితభావం అందరికీ తెలిసిన విషయమే. కానీ నీలోని దయ, కరుణ, నిస్వార్థమైన ప్రేమ నిన్ను మరింత ప్రత్యేకంగా నిలబెడతాయి అంటూ మిహికా భావోద్వేగంగా రాసుకొచ్చారు. అంతేకాకుండా శ్రీలీలను అరుదైన రత్నం గా అభివర్ణిస్తూ, ఆమె లాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారని పేర్కొన్నారు. శ్రీలీల ఎనర్జీ లెవెల్స్‌పై కూడా మిహికా ప్రశంసలు కురిపించారు. ఆమె నిరంతరం పనిచేసే తీరు, అలసట తెలియని ఉత్సాహం నిజంగా సూపర్ హ్యూమన్ కెపాసిటీలా ఉంటుందని అన్నారు. మేము నిన్ను చంద్రుడి వరకు ప్రేమించి మళ్లీ తిరిగి వచ్చేంతగా ప్రేమిస్తున్నాం" అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, శ్రీలీల-మిహికాల మధ్య ఉన్న సన్నిహిత బంధంపై నెటిజన్లు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. కెరీర్ పరంగా చూస్తే ప్రస్తుతం శ్రీలీల సౌత్ ఇండియన్ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. తన డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ల జాబితాలో చోటు సంపాదించుకున్నారు. తెలుగులో వరుస భారీ చిత్రాలతో అలరించిన శ్రీలీల, ఇప్పుడు తమిళ చిత్రసీమలో కూడా అవకాశాలు అందుకుంటున్నారు. ప్రముఖ హీరో ధనుష్ సరసన తెరకెక్కుతున్న 'డి55' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తుండగా, 'పరాశక్తి' అనే మరో ప్రతిష్టాత్మక తమిళ ప్రాజెక్ట్‌లో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు.

'వారణాసి' కంటెంట్‌పై అభ్యంతరం...!

వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు.

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులతో పాటు, పాన్ ఇండియా సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి'. టాలీవుడ్ జక్కన్న రాజమౌళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి అదిగో, ఇదుగో అంటూ ఏదో ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. ఇక వారణాసి సినిమా అఫిషియల్ సోషల్ మీడియా పేజీలను లక్షలాది మంది ఫాలో అవుతూ అప్‌డేట్స్ తెలుసుకుంటున్నారు. సినిమాకు సంబంధించిన పుకార్లు, ఇతర విషయాల గురించి ఎప్పటికప్పుడు క్లారిటీ ఇవ్వడం ద్వారా వారణాసి టీం ఫ్యాన్స్‌లో గందరగోళం లేకుండా చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి ఫాలోవర్స్ సంఖ్య భారీగా ఉంటుంది. అలాంటి ఇన్‌స్టా వారణాసి పేజీ ఇప్పుడు కనిపించక పోవడం చర్చనీయాంశం అయ్యింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వారణాసి సినిమా... సాధారణంగా ఇన్‌స్టాగ్రామ్‌లో అకౌంట్స్ డిలీట్ కావడం, అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది కామన్ విషయం. కానీ సెలబ్రిటీల అకౌంట్స్, సినిమాలకు సంబంధించిన అఫిషియల్ అకౌంట్స్ సస్పెండ్ కావడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. ఇప్పుడు రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ వరల్డ్ మూవీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం షాకింగ్‌గా ఉంది. వారణాసి టీం ఇప్పటికే అకౌంట్‌ను రికవరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు అకౌంట్ ఎందుకు సస్పెండ్ అయ్యింది అనే విషయాన్ని తెలుసుకునేందుకు మెటా టీంతో వారణాసి టీం మెంబర్స్ చర్చలు జరుపుతున్నారనే సమాచారం అందుతోంది. అయితే వారణాసి టీం మెంబర్స్ షేర్ చేసిన కంటెంట్ విషయంలో అభ్యంతరాలు ఉండటం వల్లే అకౌంట్ ఏకంగా సస్పెండ్ అయ్యి ఉంటుందని చాలా మంది సోషల్ మీడియా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మహేష్ బాబు, రాజమౌళి కాంబో... వారణాసి సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. సినిమా విడుదలకు కౌంట్ డౌన్ ప్రారంభం అయ్యింది. సరిగ్గా ఏడాదికి సినిమా విడుదల చేయబోతున్నట్లుగా ఆమధ్య ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సినిమాకు సంబంధించిన మరిన్ని విషయాలను షేర్ చేయడం కోసం మేకర్స్ రెడీగా ఉన్నారు. ఇలాంటి సమయంలో అకౌంట్ సస్పెండ్ కావడం పట్ల అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో పెద్ద సినిమాలకు సంబంధించిన ఏ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ అయిన దాఖలాలు లేవు. కంటెంట్ విషయంలో అభ్యంతరం వల్లే అకౌంట్ సస్పెండ్ అయ్యి ఉంటే మాత్రం అది కచ్చితంగా రాజమౌళి టీం పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియాలో కొందరు మాట్లాడుకుంటున్నారు. వారణాసికి సంబంధించిన కీలక కంటెంట్ ఇప్పటి వరకు బయటకు రాలేదు. అయిన కంటెట్ పై అభ్యంతరం ఎలా ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. నెట్టింట కొత్త చర్చ! పాన్ ఇండియా మూవీ వారణాసి రిలీజ్ డేట్... టెక్నికల్ ఇష్యూ కారణంగా ఇన్‌స్టా పేజ్ సస్పెండ్ అయ్యిందే తప్ప కంటెంట్ విషయంలో జరిగిన తప్పు వల్ల అయ్యి ఉండదని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. జక్కన్న టీం కి ఉన్న నెట్‌వర్క్ కారణంగా కచ్చితంగా ఇన్‌స్టాగ్రామ్‌లో తిరిగి వారణాసి అఫిషియల్ పేజ్ కనిపించే అవకాశం ఉందని, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు అంటున్నారు. మొత్తానికి వారణాసి టీం అధికారికంగా రన్ చేస్తున్న ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ సస్పెండ్ కావడం అనేది కన్ఫర్మ్. ఈ విషయమై జక్కన్న, ఆయన టీం ఎలా స్పందిస్తారు అనేది చూడాలి. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విరోష్ మహేష్ బాబు, ప్రియాంక చోప్రా ముఖ్య పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రామాయణం కథ అంతర్లీనంగా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే జక్కన్న నుంచి ఇప్పటి వరకు ఆ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయమై చిన్న హింట్ కూడా మేకర్స్ లీక్ చేయడం లేదు. వారణాసి సినిమాను అన్ని అనుకున్నట్లుగా జరిగితే 2027, ఏప్రిల్ 7న విడుదల చేయబోతున్నారు. జక్కన్న సినిమాల్లో ఏ ఒక్కటి అనుకున్న సమయంకు విడుదల కాలేదు. కనుక వారణాసి సినిమా సైతం వచ్చే ఏడాది చివరి వరకు వాయిదా పడుతూ వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. ఈ సారి ఆ సెంటిమెంట్ బ్రేక్ చేస్తాడేమో చూడాలి.

రిస్క్ చేస్తూనే ఫుల్ సపోర్ట్.. విక్రమ్ కు కలిసొస్తుందా?

విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు.



ఒకప్పుడు స్టార్ హీరోల రెమ్యూనరేషన్లే సినిమాల బడ్జెట్ లో ఎక్కువ శాతం! సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా హీరోలకు ఫిక్స్ చేసుకున్న రెమ్యునరేషన్ మాత్రం అందేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మెల్లమెల్లగా మారుతున్నాయి. సినిమాల రిజల్ట్ ఎవరూ గెస్ చేయలేకపోతున్న వేళ.. స్టార్ హీరోలు నిర్మాతల పరిస్థితిని అర్థం చేసుకుంటున్నారు. అలాంటి హీరోల లిస్ట్ లో తాజాగా చియాన్ విక్రమ్ పేరు కూడా చేరింది. విలక్షణ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ తో రీసెంట్ గా చియాన్ 63 ప్రాజెక్ట్ స్టార్ట్ చేశారు. సత్య జ్యోతి ఫిలింస్ నిర్మిస్తున్న ఆ యాక్షన్ ఎంటర్టైనర్ షూటింగ్ ఇటీవల మొదలైంది. అయితే ఆ సినిమా విషయంలో కథతో పాటు బిజినెస్ పరంగా విక్రమ్ తీసుకున్న నిర్ణయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవలి కాలంలో విక్రమ్ నటించిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. నటుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్, అభిమానుల్లో ఉన్న ఫేమ్ మాత్రం తగ్గకపోయినా, మార్కెట్ పరంగా ఎదురైన సవాళ్లు మాత్రం వాస్తవం. అలాంటి పరిస్థితుల్లో నిర్మాతలపై భారం పడకుండా ఉండేందుకు విక్రమ్ ప్రాఫిట్ షేరింగ్ విధానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆ విధానంలో భాగంగా ఆయన ముందు తక్కువ పారితోషికం తీసుకుని, మిగిలిన దాన్ని సినిమా రిజల్ట్ పై ఆధారపడి పొందనున్నారు. నాన్ థియేట్రికల్ డీల్స్, విడుదల తర్వాత వచ్చే లాభాల్లో వాటా రూపంలో అందుకోనున్నారని సమాచారం. సినిమా విజయవంతమైతే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుంది. రిజల్ట్ ఆశించినట్లు లేకపోతే ఆదాయం కూడా తగ్గుతుంది. అంటే నిర్మాతలతో పాటు రిస్క్ కూడా పంచుకునేందుకు విక్రమ్ సిద్ధమయ్యారన్న మాట. దీంతో ఇప్పుడు ఇలాంటి ఆలోచనను పాజిటివ్ ఎలిమెంట్ గా చూస్తున్నారు. భారీ రెమ్యునరేషన్ కారణంగా నిర్మాతలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో స్టార్ హీరోలు కూడా సినిమా విజయంపై పూర్తి బాధ్యత తీసుకుంటున్నారనే చెబుతోంది. ఇక విక్రమ్- ఆనంద్ శంకర్ కాంబినేషన్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. గతంలో వీరి కలయికలో వచ్చిన ఇంకొక్కడు మూవీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. చాలా ఏళ్ల తర్వాత ఆ కాంబో మళ్లీ రిపీట్ అవుతుండటంతో కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈసారి మరింత పవర్ ఫుల్ యాక్షన్ కథను ఆనంద్ శంకర్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ వీడియోలో విక్రమ్ ను డేంజరెస్ కుక్ రోల్ లో పరిచయం చేసిన తీరు ఆసక్తిని పెంచింది సాధారణ వ్యక్తిలా కనిపించే పాత్ర వెనుక మరో యాంగిల్ దాగి ఉందనే సిగ్నల్స్ కనిపించాయి. విక్రమ్ మరోసారి సరికొత్త మేకోవర్ తో ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సంతోష్ నారాయణన్ మ్యూజిక్, ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫీ, రిచ్ ప్రొడక్షన్ వాల్యూస్ సినిమాకు ఎక్స్ ట్రా అసెట్స్ గా మారనున్నాయి. అయితే పాత్రల విషయంలో రిస్క్ చేయడానికి ఎప్పుడూ వెనుకాడని విక్రమ్.. ఇప్పుడు బిజినెస్ పరంగా కూడా అదే ధైర్యాన్ని చూపిస్తున్నారు. నిర్మాతలకు ఫుల్ సపోర్ట్ ఇస్తూనే, సినిమా సక్సెస్ తన విజయంగా మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మరి కొత్త ప్లాన్ విక్రమ్ కు స్ట్రాంగ్ కమ్ బ్యాక్ అందిస్తుందో లేదో చూడాలి.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from **H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE kPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500072.** Edtor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-221, ROAD NO.14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA- 500076. PRGI REGD NO.: TGTEL26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.comCorporate Office: HIG 79, VNR RESIDANCY, VENKATARAMANA COLONY, KUKATPALLY, HYDERABAD, 500085